




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 119 - సోమవారం - 15 డిసెంబర్ 2025 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 11 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



### భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయి

## విగ్రహావిష్కరణ

- కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్
- వాజ్‌పేయి ఆశయాలే ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు స్ఫూర్తి
- ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబును ప్రశంసించిన ధామి


**మదనపల్లె డిసెంబరు 14 ( మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లెలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆదివారం ఆవిష్కరించారు. బీజేపీ చేపట్టిన 'అటల్–మోదీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

వాజ్‌పేయి శత జయంతి సంవత్సరంలో ఏపీ బీజేపీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని ధామి అన్నారు. వాజ్‌పేయి జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువలు, మానవతావాదానికి ప్రతీకగా నిలిచిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆయన హయాంలో పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్ట్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, టెలికాం విప్లవం వంటి చరిత్రాత్మక విజయాలు దేశం సాధించిందని గుర్తుచేశారు.

మిగతా 2

# దటీజ్ పవన్ కళ్యాణ్

- ▸▸ అంధ మహిళా క్రికెటర్ల జీవన వేదనను విని, చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ▸▸ గృహోపకరణాలు, నిత్యావసరాలు, నూతన వస్త్రాలు అందజేత
- ▸▸ వారికి సొంత ఇళ్ళు, వారి గ్రామానికి రోడ్లు నిర్మాణానికి తక్షణ ఆదేశం
- ▸▸ వాళ్ళు కప్ గెలిచారు - పవన్ వారి మనసును గెలిచారు
- ▸▸ ప్రశంసలందుకుంటున్న పవన్ కళ్యాణ్ పనితీరు





ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి తన నిబద్ధతను, మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజా సమస్యల పట్ల ఆయన చూపించే తక్షణ స్పందన, పరిష్కార మార్గాలను అన్వేషించే వేగం అంధ మహిళా క్రికెటర్ల విషయంలో మరోసారి రుజువైంది. డిసెంబర్ 12న తనను కలిసిన ప్రపంచకప్ విజేతలైన క్రీడాకారిణుల విజ్ఞప్తిని ఆలకించి, కేవలం గంటల వ్యవధిలోనే రోడ్ల మంజూరుకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు, వారి కుటుంబాలకు వ్యక్తిగత సాయం అందించారు. వరల్డ్ కప్ గెలిచిన ఆ జట్టుకు పవన్ కళ్యాణ్ తన వ్యక్తిగత సంపాదన నుంచి రూ. 84 లక్షల భారీ ప్రోత్సాహకాన్ని అందించడం విశేషం. క్రీడాకారిణులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు, కోచ్‌లకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించారు.

**అమరావతి డిసెంబరు 14 ( మనసులో మాట):** అంధ మహిళా క్రికెటర్లు ప్రపంచకప్ గెలిచినా వారి కుటుంబాల జీవన వేదనను విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనసు కరిగిపోయింది. సమస్య చెప్పిన వెంటనే స్పందించి, తక్షణ పరిష్కారాలు చూపే తన నాయకత్వ శైలిని మరోసారి నిరూపించారు. మ్యాచ్ ఫీజుతో కుటుంబాల ఆకలి తీరుస్తున్నామని జట్టు కెప్టెన్ దీపిక చెప్పిన మాటలు ఆయనను తీవ్రంగా కలిచివేశాయి. ఆ క్షణమే సహాయం చేయాలని నిర్ణయించి, మాటలకు పరిమితం కాకుండా వెంటనే చర్యలు ప్రారంభించారు. శ్రీ సత్యసాయి జిల్లా తంబలహట్టి తండాలో నివసిస్తున్న దీపిక కుటుంబానికి, అల్లూరి సీతారామరాజు జిల్లా వంట్లమామిడి గ్రామానికి చెందిన పాంగి కరుణ కుమారి కుటుంబానికి అవసరమైన గృహోపకరణాలు, నిత్యావసరాలు, నూతన వస్త్రాలు పంపించాలని ఆదేశించారు. టీవీ, టేబుల్ ఫ్యాన్, మిక్సర్ గ్రైండర్, కుర్చీలు, చాపలు, స్టీల్ ప్లేట్లు, ప్రెషర్ కుక్కర్లు, ఇస్త్రీ పెట్టె, ఎల్ఈడీ బల్బులు, పాత్రలు, దుప్పట్లు, దిండులు, కుటుంబ సభ్యులందరికీ కొత్త బట్టలు, రోజువారీ సరుకులు పంపించి వారి ఇళ్లలో వెలుగులు నింపారు. జనసేన నాయకులు, సంబంధిత యంత్రాంగం గ్రామాలకు వెళ్లి ఈ సహాయ సామగ్రిని కుటుంబాలకు అందించారు.

ఇక్కడితో ఆగకుండా, దీపిక స్వగ్రామానికి వెళ్లే

మిగతా 2



### భారత్ కు క్యాన్సర్ వ్యాక్సిన్

## ఉచితం

### రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటన !?

**ఇంటర్నెట్ డెస్క్ :** ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని భయపెడుతున్న మహమ్మారి క్యాన్సర్. ఈ వ్యాధి పేరు వింటేనే సామాన్యుడి గుండెల్లో రైళ్లు

మిగతా 2

### మూడో టీ20లో దక్షిణాఫ్రికాపై

## భారత్ జయభేరి

- ▸▸ 7 వికెట్ల తేడాతో సఫారీలను చిత్తు చేసిన టీమిండియా
- ▸▸ భారత బౌలర్ల ధాటికి 117 పరుగులకే కుప్పకూలిన దక్షిణాఫ్రికా
- ▸▸ 15.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా



**ధర్మశాల డిసెంబరు 14 (మనసులో మాట):** ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలర్లు, బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో 7 వికెట్ల తేడాతో సఫారీలపై ఘన విజయం సాధించింది. మొదట బౌలింగ్‌లో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేసి, ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు సఫారీ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ (46 బంతుల్లో 61) ఒక్కడే ఒంటరి పోరాటంతో అర్ధశతకం సాధించాడు. మిగతా బ్యాటర్ల నుంచి అతనికి సహకారం లభించకపోవడంతో దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌట్ అయింది. భారత

మిగతా 2



## 16న మంగళగిరికి సీఎం

### పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**గుంటూరు, డిసెంబరు 14 ( మనసులో మాట):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన మంగళగిరిలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ బి. సత్య యేసు బాబు, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ లతో కలిసి ఆదివారం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా పోలీస్ నియామకం చేపట్టడం అందులో ఎంపికైన ఆరు వేల ఒక వంద మంది అభ్యర్థులకు మంగళగిరి 6వ బెటాలియన్ పెరేడ్ గ్రౌండ్ లో 16వ తేదీన నియామక పత్రాలు అందించనున్నారు. ఇందులో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొని అభ్యర్థులకు నియామక పత్రాలు అందించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను తనిఖీ చేసి ఎటువంటి

మిగతా 2



### ప్రధాని మోదీ కోసం ఢిల్లీలో

## 'అఖండ 2' ప్రత్యేక ప్రదర్శన

- వెల్లడించిన దర్శకుడు బోయపాటి శ్రీను
- సినిమా విజయం దేవుడి సంకల్పమని వ్యాఖ్య
- భారతదేశం ధర్మానికి గ్రంథాలయం వంటిదన్న బోయపాటి

**హైదరాబాద్ డిసెంబరు 14 ( మనసులో మాట):** నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ 2' చిత్రం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా ఒక షో వేయనున్నట్లు దర్శకుడు

మిగతా 2

### బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

## నితిన్ నబిన్ నియామకం

- బీహార్ మంత్రివర్గంలో సీనియర్ నేతగా ఉన్న నితిన్
- మోదీ, బీజేపీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా : నితిన్
- జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ కీలక మార్పు

మిగతా 2



## కేరళ, తమిళనాడుల్లో ఉప్పాడ మత్స్యకారులకు శిక్షణ

- ◆ ఆధునిక, సాంకేతికతలతో కూడిన లాభదాయక పద్ధతులపై అధ్యయనం
- ◆ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రెండు బృందాలుగా తరలిన ఉప్పాడ మత్స్యకారులు
- ◆ తమిళనాట కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, ఆధునిక మార్కెటింగ్ వ్యవస్థలపై శిక్షణ
- ◆ కేరళలో మోడల్ ఫిషింగ్ హార్బర్, అత్యాధునిక వలల తయారీపై అధ్యయనం
- ◆ విజయవంతంగా ముగిసిన వారం రోజుల శిక్షణా తరగతులు

**అమరావతి డిసెంబరు 14 ( మనసులో మాట):** ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన 100 రోజులు ప్రణాళికలో భాగంగా అధ్యయనం, అవగాహన, శిక్షణ కార్యక్రమాలు మొదలయ్యాయి. తమిళనాడు, కేరళ రాష్ట్రాలు అవలంభిస్తున్న సాంకేతికత సాయంతో ఉప్పాడ, కాకినాడ తీర ప్రాంత మత్స్యకారులకు వసతులు కల్పించేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మత్స్యశాఖ అధికారులకు సూచించారు. ఇందుకు అనుగుణంగా మత్స్య సంపదతో ఆర్థికాభివృద్ధి



సాధించేందుకు అవసరం అయిన అధునాతన పద్ధతులపై అధ్యయనం చేసేందుకు ఉప్పాడకు చెందిన మత్స్యకారులను తమిళనాడు, కేరళ

మిగతా 2

# దటీజ్ పవన్ కళ్యాణ్







మొదటి పేజీ తరువాయి... రోడ్లు ప్రయాణానికి అనుకూలంగా లేవని ఆమె తెలిపిన వెంటనే పవన్ కళ్యాణ్ స్పందించారు. మధ్యాహ్నం సమస్య విన్న ఆయన, అదే రోజు సాయంత్రానికి రెండు రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇప్పించారు. హేమవతి-తంబలహట్టి తండా రహదారికి రూ.3.2 కోట్లు, గున్నేహళ్లి రోడ్డుకు రూ.3 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా యంత్రాంగాన్ని కదిలించారు. ప్రజల అవసరాల పట్ల ఆయన చూపిన వేగం, నిబద్ధత స్పష్టంగా కనిపించింది. ఇద్దరు అంధ క్రికెటర్ల కుటుంబాలకు క్రీడాకారులకోటాలో నూతన గృహాలు నిర్మించి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణం పూర్తయ్యాక అవసరమైన మరిన్ని గృహోపకరణాలు కూడా అందించాలని నిర్ణయించారు. ఎవరి కష్టం విన్నా మనసుతో స్పందించి, మాటకు పనిని జోడించే నాయకుడిగా పవన్ కళ్యాణ్ మరోసారి ప్రజల హృదయాల్లో నిలిచారు. అంధ క్రికెటర్ల విజయం దేశానికి గర్వకారణమని, వారి కుటుంబాలకు భరోసాగా నిలవడం తన బాధ్యత అని ఆయన చూపిన మానవత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. దటీజ్ పవన్ కళ్యాణ్ అంటూ ప్రజలు, అభిమానాలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.







### బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

# నితిన్ నబిన్ నియామకం

**న్యూఢిల్లీ డిసెంబరు 14 ( మనసులో మాట):** బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నితిన్ నబిన్‌ను నియమిస్తూ బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఆదివారం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో పార్టీ ఈ మార్పు చేపట్టింది. కాగా, అత్యంత పిన్న వయస్కుడైన బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీనే కావడం విశేషం. ఆయన వయసు 45 సంవత్సరాలు. ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ.. తనకు ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీ, సీనియర్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ, ప్రధాని మోదీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. "దేశవ్యాప్తంగా పార్టీ విజయాల వెనుక కార్యకర్తల కఠోర శ్రమ ఉంది. నా లాంటి నాయకులతో పాటు ప్రధాని మోదీకి కూడా వారే అసలైన బలం" అని 45 ఏళ్ల నితిన్ వ్యాఖ్యానించారు.

అనంతరం ఢిల్లీలో జరిగిన ఓ ర్యాలీలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. "గతంలో కూడా మనం చూశాం. ప్రధాని మోదీని ఎంతగా దూషిస్తే, ఆయన సునామీ అంతగా పెరుగుతారు. మరింత భారీ మెజారిటీతో ఆయన విజయం సాధిస్తారు" అని నితిన్ నబిన్ అన్నారు.

పాట్నాలోని బంకీపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నితిన్ నబిన్, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తండ్రి నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా బీహార్ బీజేపీలో సీనియర్ నేతగా గుర్తింపు పొందారు. విద్యార్థి రాజకీయాల నుంచి రాష్ట్ర మంత్రి పదవి వరకు అంచెలంచెలుగా ఎదిగిన నితిన్, క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీలో మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు.

భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన నితిన్ నబీన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు తమ అభినందన సందేశాలను తెలియజేశారు.

## కేరళ, తమిళనాడుల్లో

# ఉప్పాడ మత్స్యకారులకు శిక్షణ

మొదటి పేజీ తరువాయి... రాష్ట్రాలకు పంపారు. ఈ నెల 8వ తేదీన మొత్తం 60 మంది రెండు బృందాలుగా ఆయా రాష్ట్రాలకు వెళ్లారు. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించడం ఎలా అనే అంశంపై రెండు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు శిక్షణ ఇప్పించారు. అధునాతన కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, మార్కెటింగ్ వ్యవస్థల ఏర్పాటు, అన్ని హంగులతో నిర్మించిన హార్బర్ల సందర్శన, హ్యాచరీల్లో చేపల గుడ్లు పొదిగించడం, వలల తయారీ తదితర అంశాల్లో సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ , నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ లతో శిక్షణ ఇప్పించారు. మొదట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అక్కడ అమలు చేస్తున్న విధానాలను వివరించారు. తదుపరి క్షేత్ర స్థాయిలో సందర్శనలకు ఏర్పాటు చేశారు.

**మండపం, విల్లుపురంలో మొదటి బృందం అధ్యయనం**

తమిళనాడు సందర్శనకు వెళ్లిన ఉప్పాడ మత్స్యకార బృందం చెన్నైలోని మండపం వద్ద ఉన్న సి.ఎస్.ఎం.సి.ఆర్.ఐ.ని సందర్శించారు. అక్కడ మెరైన్ నిపుణులు కృత్రిమ, సహజ పద్దతుల్లో సాగు చేస్తున్న కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్ లపై మత్స్యకారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. సముద్ర తీర ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సముద్ర వనరుల దీర్ఘకాలిక సంరక్షణకు అవలంభించాల్సిన శాస్త్రీయ విధానాలను ఉప్పాడ మత్స్యకారులకు తెలియజేశారు. అనంతరం విల్లుపురంలోని గోల్డెన్ మెరైన్ హార్వెస్ట్ హ్యాచరీని సందర్శించి మత్స్య సంపద సృష్టిలో వస్తున్న నూతన సాంకేతికతపై అధ్యయనం చేశారు. చెన్నై మెరినా బీచ్ సమీపంలోని ఆధునిక మౌలిక వసతులతో కూడిన చేపల మార్కెట్ ని సందర్శించారు. మార్కెట్ వద్ద చేపలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచుకునేందుకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో పరిశుభ్రమైన వాతావరణంలో చేపల అమ్మకం, కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థలు, మత్స్య సంపద గ్రేడింగ్, వేలం నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ విధానాలు, సప్లయి చైన్ తదితర అత్యాధునిక సదుపాయాలపై అవగాహన తెచ్చుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆధునిక సదుపాయాల కల్పన ద్వారా మత్స్యకారుల ఆదాయం ఎలా వృద్ధి చెందుతుంది అనే అంశాన్ని తెలుసుకున్నారు.

**సాంకేతికత సాయంతో మత్స్య సంపద వృద్ధిపై కేరళలో అధ్యయనం**

కేరళ పర్యటనలో భాగంగా ఉప్పాడకు చెందిన రెండో మత్స్యకార బృందం ఎన్.ఐ.పి.హెచ్.టిలో మూడు రోజులపాటు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్నారు. వేటలో సాంకేతిక మేళవింపు, స్థిరమైన ఆదాయార్జన, ఆర్థికంగా లాభదాయక విధానాలు అవలంభించడం ఎలా? అనే అంశాలపై వీరు అధ్యయనం చేశారు. మునంబంలోని మోడల్ ఫిషింగ్ హార్బర్ సందర్శించి అక్కడ ఆధునిక పద్దతులలో వలల తయారీ ప్రక్రియ, వారు పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ విధానాలను తెలుసుకున్నారు. చేపల గుడ్లు పొదిగించడం, రకరకాల జాతుల చేప పిల్లల హ్యాచరీలు సందర్శించారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అమలు చేస్తున్న అధునాతన విధానాలు, వాటివల్ల కలుగుతున్న లాభాలపై ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ప్రత్యక్షంగా అధ్యయనం చేసే అవకాశం కలిగింది.

## ప్రధాని మోదీ కోసం ఢిల్లీలో

# 'అఖండ 2' ప్రత్యేక ప్రదర్శన

బోయపాటి శ్రీను వెల్లడించారు. సినిమాకు వస్తున్న స్పందన పట్ల కృతజ్ఞతలు తెలిపేందుకు ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలోనే బోయపాటి ఈ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బోయపాటి మాట్లాడుతూ.. 'అఖండ 2' చిత్రం గురించి విన్న ప్రధాని మోదీ, దానిని చూసేందుకు ఆసక్తి చూపారని తెలిపారు. త్వరలోనే ఢిల్లీలో ఈ స్పెషల్ స్క్రీనింగ్ ఉంటుందని, తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. ఈ సినిమా విజయం పూర్తిగా దైవ సంకల్పమని ఆయన అన్నారు. "మనిషి అనుకుంటే గెలవొచ్చు, ఓడిపోవచ్చు. కానీ దేవుడు అనుకుంటే గెలుపు మాత్రమే ఉంటుంది. ఈ సినిమా విషయంలో అదే జరిగింది" అని బోయపాటి వ్యాఖ్యానించారు. భారతదేశం ధర్మానికి గ్రంథాలయం లాంటిదని, మన దేశం ధర్మానికి తల్లివేరని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని 3డీలో కూడా రూపొందించామని, ఇది ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందని తెలిపారు. సినిమా నిర్మాణంలో ఏవైనా అడ్డంకులు ఎదురైనా, దేవుడే వాటిని తొలగించాడని బోయపాటి పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన ప్రేక్షక దేవుళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయి

# విగ్రహావిష్కరణ

మొదటి పేజీ తరువాయి... జాతీయ ప్రయోజనాలే ముఖ్యమైనప్పుడు రాజకీయ భేదాలను ఎలా అధిగమించవచ్చో సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపి నిరూపించారని తెలిపారు.

వాజ్‌పేయి ఆశయాలే ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు స్ఫూర్తి అని ధామి పేర్కొన్నారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశం స్వావలంబన దిశగా పయనిస్తోందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిర్మూలన, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటి నిర్ణయాలు 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' దార్శనికతను బలపరిచాయని వివరించారు.

ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ధామి ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు, రాబోయే పారిశ్రామిక, సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుపై అభినందనలు తెలిపారు. వాజ్‌పేయి స్ఫూర్తితోనే ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడిందని, నేడు ప్రధాని మోదీ మార్గనిర్దేశంలో తమ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు.

## భారత్ కు క్యాన్సర్ వ్యాక్సిన్

# ఉచితం

మొదటి పేజీ తరువాయి... పరిగెడుతాయి. వైద్య రంగం ఎంత అభివృద్ధి చెందినా, క్యాన్సర్ కు కచ్చితమైన, శాశ్వతమైన పరిష్కారం లేదా వ్యాక్సిన్ ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే, ఈ పరిస్థితులను మార్చేస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక సంచలన ప్రకటన చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది గనుక నిజమైతే, వైద్య చరిత్రలోనే ఇది ఒక సువర్ణ అధ్యాయం అవుతుంది. రష్యా శాస్త్రవేత్తలు క్యాన్సర్ వ్యాక్సిన్ తయారీలో తుది దశకు చేరుకున్నారని, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని పుతిన్ ఇదివరకే ప్రకటించారు. అయితే, ఇప్పుడు అంతకంటే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ వ్యాక్సిన్ తయారీ పూర్తయిన వెంటనే, దాన్ని మొట్టమొదటిగా భారతదేశానికి అందిస్తామని పుతిన్ వాగ్దానం చేసినట్లు తెలుస్తోంది. కేవలం అందించడమే కాకుండా, భారతీయ ఆసుపత్రులకు ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా సరఫరా చేస్తామని చెప్పడం నిజంగా ఒక అద్భుతమైన విషయం.

భారత్ మరియు రష్యా మధ్య ఎప్పటి నుంచో బలమైన స్నేహ సంబంధాలు ఉన్నాయి. కష్టకాలంలో భారత్ కు అండగా నిలవడంలో రష్యా ఎప్పుడూ ముందుంటుంది. రక్షణ రంగంలోనే కాకుండా, ఇప్పుడు వైద్య రంగంలో కూడా భారత్ కు ఇంతటి భారీ సాయాన్ని అందించడానికి రష్యా ముందుకు రావడం ఇరు దేశాల మధ్య ఉన్న గాఢమైన మైత్రికి నిదర్శనం. ప్రధాని మోదీ మరియు పుతిన్ మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్లే ఇది సాధ్యమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా ఖరీదైనదిగా మారింది. కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆస్తులు అమ్ముకున్నా ప్రాణాలు దక్కుతాయన్న గ్యారెంటీ లేని పరిస్థితి. ఇలాంటి సమయంలో రష్యా నుండి వస్తున్న ఈ క్యాన్సర్ వ్యాక్సిన్ కోట్లాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు వరంలా మారుతుంది. ఇది అందుబాటులోకి వస్తే, క్యాన్సర్ అనేది జలుబు, జ్వరం లాంటి సాధారణ వ్యాధిలా మారిపోయే అవకాశం ఉంది.

ఈ వ్యాక్సిన్ ద్వారా లక్షలాది మంది ప్రాణాలు కాపాడబడతాయి. ఒకవేళ రష్యా నిజంగానే ఈ వ్యాక్సిన్ ను భారత్ కు ఉచితంగా అందిస్తే, భారతీయ ఆరోగ్య రంగం ముఖచిత్రమే మారిపోతుంది. భవిష్యత్తులో క్యాన్సర్ లేని సమాజాన్ని మనం చూడవచ్చు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో, భారతీయులు రష్యా అధ్యక్షుడు పుతిన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇది త్వరగా కార్యరూపం దాల్చాలని, ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అందాలని మనసారా కోరుకుందాం.

## మూడో టీ20లో దక్షిణాఫ్రికాపై

# భారత్ జయభేరి

మొదటి పేజీ తరువాయి... బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ తలా రెండు వికెట్లు పడగొట్టి సఫారీల పతనాన్ని శాసించారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే చెరో వికెట్ తీశారు.

అనంతరం 118 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్ అభిషేక్ శర్మ (18 బంతుల్లో 35) మెరుపు ఆరంభాన్నిచ్చాడు. శుభ్‌మన్ గిల్ (28) రాణించాడు. చివర్లో తిలక్ వర్మ (25 నాటౌట్), శివమ్ దూబే (10 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేయడంతో భారత్ 15.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 12 పరుగులు చేసి అవుటయ్యాడు.

ఈ విజయంతో టీమిండియా ఐదు మ్యాచ్ ల సిరీస్ లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ డిసెంబరు 17న లక్నోలో జరగనుంది.

# 16న మంగళగిరికి సీఎం

## పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

మొదటి పేజీ తరువాయి... లోపాలు లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సభా ప్రాంగణంలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వచ్చే అభ్యర్థులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పరిశోధ్య లోపం లేకుండా మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగు నీటి ఏర్పాట్లు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో నాలుగు అంబులెన్సులు, సరిపడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వాహనాలకు, వచ్చే బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. నియామక పత్రాలు స్వీకరించుటకు వచ్చే అభ్యర్థులను ఎయిమ్స్ బ్లాక్ వన్, టు ఎదురుగా ఉన్న గేట్ గుండా సభ వేదిక వద్దకు ప్రవేశ మార్గం కల్పించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, ఎస్.ఎస్.జి అదనపు సంచాలకులు మల్లిఖార్జున, అదనపు ఎస్పీలు హనుమంతు, రమణ మూర్తి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, వైద్య ఆరోగ్య శాఖ అధికారి సునీత, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 15 డిసెంబర్ 2025


# అలెర్ట్ 24 స్మార్ట్ లైఫ్ జాకెట్ ను రూపొందించిన విశాఖ వాసి దాడి తేజ

## - తేజ కు జనసేన పార్టీ నేత భీమరశెట్టి రాంకీ తదితరులు ఘన సత్కారం



**అనకాపల్లి, డిసెంబర్ 14 (మనసులో మాట):** సముద్ర భాగం లో ఖచ్చితమైన స్థానాన్ని ట్రాక్ చేస్తూ ఉపయోగపడే అలెర్ట్ 24 స్మార్ట్ లైఫ్ జాకెట్ ను అత్యాదునిక సాంకేతిక తో రూపొందించినట్టు విశాఖపట్నం కి చెందిన దాడి తేజ తెలిపారు. నిత్యం ఎంతో మంది మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళుతూ జీవనాధారం సాగిస్తున్న పరిస్థితులలో కొన్ని సార్లు సముద్ర అలలకు మత్స్యకారులు మృత్యువాత పడిన సందర్భాలు ఉన్నాయి. దానికి కారణం సరైన లైఫ్ జాకెట్ లేకపోవడమేనని గమనించి వినూత్న పద్ధతిలో టెక్నాలజీ సాయంతో అత్యంత ప్రతికూల సముద్ర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను కాపాడే విధంగా అలెర్ట్24 స్మార్ట్ లైఫ్ జాకెట్ ను దాడి తేజ రూపోందించినట్టు తెలిపారు. సముద్ర భాగం లో ఖచ్చితంగా స్థానాన్ని ట్రాక్ చేస్తూ 20 రోజుల బ్యాటరీతో పనిచేయ గల జిపిఎస్ ను అనుసంధానం చేస్తూ అలెర్ట్ 24 స్మార్ట్ లైఫ్ జాకెట్ ను రూపోందించినట్టు తెలియజేశారు. దీంతో అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఇంతటి అత్యంత ప్రతిభకల్గిన విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ఈ అలెర్ట్ 24 స్మార్ట్ లైఫ్ జాకెట్ రూపకర్త దాడి తేజ ని అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ తదితరులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ ఇటువంటి లైఫ్ సేవింగ్ జాకెట్ మత్స్యకారులు, టూరిస్టు లకు ఎంత గానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ హస్పెటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, తుమ్మపాల ఎంపిటిసి చదరం నాగేశ్వరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, జనసేన నాయకులు మంగా ఈశ్వర్, మాజీ జెడ్పిటిసి భరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక

## మండలాల్లోనూ పిజిఆర్ఎస్

**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్ 14 :** సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం – పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

**మండలాల్లోనూ పిజిఆర్ఎస్:**

మండలాలు, మున్సిపాలిటీల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలనువినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి




**గూడెం/ సీలేరు డిసెంబర్ 14:( మనసు లో మాట).** ఆదివాసీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవ సంస్థను అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం అయిన పాడేరులో ప్రారంభించడం జరిగింది.. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం : భారతదేశంలో రాజ్యాంగపరమైన చట్టపరమైన హక్కులు కోల్పోతున్న అణగారిన బడుగు బలహీనవర్గాలు అణచివేతకు గురవుతున్నపేపథ్యంలో ప్రతి ఆదివాసి ప్రజలుని చైతన్య పరచుటకును అలాగే భారత రాజ్యాంగం లో పొందుపరిచిన 5th, 6th షెడ్యూల్డు ఆదివాసీప్రజలు వారి ప్రత్యేక హక్కులు, చట్టాలు, 1/70 చట్టం,పెసా చట్టం నిర్వీర్యం అవుతున్న తరుణంలో ఈ యొక్క సంస్థ భావితరాలకుఅభ్యుదయంగా పురోగతికి, అభివృద్ధికి హక్కుల యొక్క సాధనకు చట్టభద్ధంగా ఆదివాసీ ప్రజలు తరుపున ప్రతినిత్యం ప్రజా శ్రేయషు కొరకు హక్కుల సాధన కొరకు కృషి చేస్తుంది.సభ్యులు కే శ్రీనివాస్ జాతీయ అధ్యక్షులు, కే రాంబాబు జాతీయ ఉపాధ్యక్షులు, కే రంగారావు జనరల్ సెక్రెటరీ, జి కొండబాబు జాయింట్ సెక్రెటరీ, కే పూర్ణారావు ట్రెజరర్, కే సుందర్ రావు ( హర్ష ) మెంబర్ వి, రామారావు ,మెంబర్ వి నాయుడు కే సుందరమ్మ మెంబర్ పాల్గొన్నారు.

## కొండచీడిపుట్టు - బర్రెంగి బంధ తారు రోడ్డు

# పనులు ప్రారంభం

- రూ.5.50 కోట్ల వ్యయంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణం
- కొబ్బరికాయ కొట్టి సమావేశం ఉద్దేశించి మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే





**హుకుంపేట డిసెంబర్ 14 (మనసులు మాట)..** హుకుంపేట మండలంలోని తడిగిరి పంచాయతీ పరిధిలో ఉన్న కొండచీడిపుట్టు, బర్రెంగి బంధ గ్రామాలకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.5 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న తారు రోడ్డు పనులను ఆదివారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, తడిగిరి సర్పంచ్ పెనుమల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ హుకుంపేట మండలంలోని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు తాము తీవ్రంగా కృషి చేశామని అన్నారు. రోడ్డు సౌకర్యాలు తీరడంతో ప్రజలు ఇబ్బందులు తగ్గాయని త్వరగా బీట్రూట్ ఏర్పాటు చేసి గ్రామానికి న్యాయత ప్రమాణం ద్వారా రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని. నాణ్యత లేని రోడ్లు వేయడంతో ఆశలని ఆవిరి అయిపోయి మొదటి కష్టాలు కన్నా పాడైపోయిన రోడ్లతో మరింత కష్టాలు పెరుగుతున్నాయని దీనిపై కాంట్రాక్టులు గమనించాలని ఆయన కోరారు. వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, సర్పంచ్ రంజిత్ కుమార్, మాట్లాడుతూ కొండచీడిపుట్టు, బర్రెంగి బంధ గ్రామాలకు తారు రోడ్డు మంజూరు కావడంతో డోలి కష్టాలు త్వరలో తీరనున్నాయని తెలిపారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక డోలు కష్టాలతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడేవారని ఆయన గుర్తు చేశారు. రహదారి సమస్య కోసం ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశామని వారు అన్నారు. టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు సిరిగం సూర్యకాంతం, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకట రమణరాజు మాట్లాడుతూ డోలి కష్టాలు లేని గ్రామాలు తీర్చిదిద్దడానికి ప్రభుత్వం దేయంగా పనిచేస్తుందని వారన్నారు.కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో అన్ని గ్రామాలకు రోడ్లు నిర్మించి డోలి రహితంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ రోడ్డు మంజూరుకు ఎంపీపీ కూడ రాజుబాబు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు కృషి చేశారని గ్రామ పెద్దలు వంతాల రామకృష్ణ, నీలకంఠం అభినందనలం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంతాల గాసన్న, సర్పంచ్ సత్యనారాయణ, శశి భూషణ్ నాయుడు, పాండు రంగస్వామి, రేగం రమేష్, సమీడ వెంకట పూర్ణిమ, తడిగిరి వైస్ సర్పంచ్ కిల్లో రామారావు, జనసేన నాయకులు వంతాల మోహన్, వైసీపీ అధ్యక్షుడు అనిల్, నాయకులు ముత్యంగి విశ్వేశ్వరరావు, సీపీఎం నాయకులు సోమన్న,కిల్లో వాసు, సీదరి చందు తదితరులు పాల్గొన్నారు.

# గడప దాటితే మనమంతా హిందువులం

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రామకృష్ణమూర్తి
- పాకలపాడు ఆశ్రమ రామానంద స్వామి
- మల్లవరం లో ఘనంగా హిందూ సమ్మేళనం






**కొయ్యూరు డిసెంబర్ 14 (మనసులో మాట):** గడప లోపల కులమని గడప దాటితే అందరం హిందువులమేనని, హిందువులంతా సంఘటితంగా కలిసికట్టుగా జీవించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రామకృష్ణమూర్తి, పాకలపాడు గురుదేవుల ఆశ్రమ రామానంద స్వామీజీ పిలుపునిచ్చారు. మండలంలోని చిట్టింపాడు పంచాయతీ మల్లవరం గ్రామంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని చిట్టెంపాడు ఉప మండల పరిధి గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విశ్రాంత ఐఏఎస్ అధికారి రామానంద స్వామీజీ మాట్లాడుతూ వందలాది సంవత్సరాలు పరాయి పాలనలో ఉండటం వల్ల హిందువులలో ఐకమత్యత కొరవడిందన్నారు. హిందువులందరును ఐక్యం చేసి సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు, ప్రతి ఒక్కరిలో దేశభక్తి, దైవభక్తి పెంపొందించేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కృషి చేస్తోందని కొనియాడారు. పరాయి మతస్తులు పరాయి దేశస్తులు హిందూమత విచ్ఛిన్నానికి ప్రయత్నాలు చేస్తూ హిందువులను అణగదొక్కే ప్రయత్నాలను చేస్తున్నారని తెలిపారు. లవ్ జిహాదీ పేరుతో భారతదేశ యువతులను విదేశాలకు తీసుకువెళ్లి కట్టు బానిసలుగా మారుస్తున్నారని అటువంటి వాటిని ప్రజలంతా గమనించాలన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జీవించే మనమంతా ఒక్కటేనని అందరం హిందువులమేనన్నారు. సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటలు అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ భోజన ఏర్పాట్లను గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ్ భూమారెడ్డి వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్లోనే కొనసాగించాలని

# మునగపాకలో మానవహారం

## మెయిన్ రోడ్ లో మానవహారం నిర్వహిస్తున్న వైసిపి నేతలు





**మునగపాక, డిసెంబర్ 14, మనసులో మాట..** మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించాలని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్యుతాపురం అనకాపల్లి మెయిన్ రోడ్ లో వైసీపీ శ్రేణులు మానవ హారం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. మునగపాక మండలం రెవెన్యూ డివిజన్ నక్కపల్లిలో వద్దు, అనకాపల్లి రెవెన్యూ డివిజన్ ఏ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, జడ్పిటిసి సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసీపీ నేతలు కోనపల్లి రామ్మోహన్రావు, రాజాను బుజ్జిబాబు, మద్దాల వీరు నాయుడు, కాండ్రేగుల జగన్, నరాలశెట్టి సూర్యనారాయణ, షేక్ ఇస్మాయిల్, దొడ్డి వరాహ సత్యనారాయణ, మల్ల కాశి సురేష్, ఆడారి త్రిమూర్తులు, పి రామ జోగినాయుడు, బొడ్డేడ సత్యనారాయణ, మల్ల కన్నునాయుడు, కాండ్రేగుల నూకరాజు, బొడ్డేడ బుజ్జి, ఆడారి కాశీబాబు, ఆడారి రమణబాబు, షేక్ ఇస్మాయిల్, దొడ్డి బుజ్జి, మల్ల సూర్య అప్పారావు, మల్ల ఉమామహేశ్వరరావు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు




## జనవరి 9 నుండి 12 వరకు బిహెచ్.పివి గ్రౌండ్స్ లో

# క్రికెట్ పోటీలు

## - లోగోను ఆవిష్కరించిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కేఎన్ఆర్

గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 14

గాజువాక పాతకర్నవానిపాలెం బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో బిహెచ్.పివి మాజీ ఉద్యోగుల సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు.జనవరి 9 నుండి12 వరకు బిహెచ్.పివి గ్రౌండ్స్ లో జరగబోయే క్రికెట్ పోటీల లోగోను కేఎన్ఆర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులందరూ కలిసి పది టీంలుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ బుల్లి తెర డి20 డ్యాన్సర్ జాన్సి, కొరియోగ్రాఫర్ రమేష్ మాస్టర్ , కమిటీ సభ్యులు శివ,రాము,అప్పారావు,శ్రీనివాస్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 14..** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం గాజువాక నియోజకవర్గం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి గాజువాక నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించిందన్నారు. తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ నేడు(సోమవారం) ఉదయం 09 గంటలకు గాజువాక నుండి పోర్టు రోడ్డు పెట్రోల్ బంక్ మీదగా జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి భారీ ర్యాలీగా వెళ్లి అక్కడ నుండి మద్దిలపాలెం జంక్షన్ తెలుగు తల్లి విగ్రహం వరకు వెళ్లి సేకరించిన సంతకాల ప్రతులను వాహనంలో విజయవాడకు తరలించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో గొందేసి మహేశ్వర రెడ్డి, పల్లా చిన్నతల్లి, మార్టుపూడి పరదేశి, రాజాన వెంకటరావు, కోమటి శ్రీనివాస రావు, గౌస్, అచ్చం నాయుడు, ధర్మాల శ్రీను, మద్దాల అప్పారావు, పెదిరెడ్ల ఈశ్వరరావు, పల్లా సురేష్, సంద్రాన నూకరాజు, కొణతాల రాము, భూపతిరాజు శ్రీనివాస రాజు, గొందేసి శ్రీనివాస రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, రావాడ శివ, పూర్ణానంద శర్మ, చేగొండి శ్రీను, బొడ్డా గోవింద్, గొందేసి వెంకటరమణ రెడ్డి, మద్ది అప్పల రాజు, దామోదర్, ప్రగడ శ్రీనివాస రావు, వాడపల్లి రామచంద్ర రాజు, కోవిరి బాపనయ్య, జీలకర్ర నాగేంద్ర, చిక్కాల సత్యనారాయణ, రోజా రాణి, చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, ప్రగడ వేణుబాబు, చిప్పల అప్పారావు, ఇల్లపు రాము, బోడి వెంకటేష్, పిట్టా రెడ్డి, ఎల్లిపోగుల వరలక్ష్మి, పల్లా పెంటారావు, పేరం రామక్రిష్ణ రెడ్డి, ప్రగడ జాన్ ప్రసాద్, తిప్పల స్వాతి రెడ్డి, గొరుసు రామ లక్ష్మి, ధర్మపురి చక్రి, కమల్, పూల శ్రీను, నమ్మి ప్రసాద్, పెంటారావు, పెద్ద హుస్సేన్, చిన్న హుస్సేన్, దాడి సంతోష్, ఒమ్మి ఈశ్వరి, సంపంగి ఈశ్వరరావు, అన్నవరం, బ్రహ్మానంద రెడ్డి, మధు, వంశీ, చంద్ర శేఖర్, బాల, నక్క రమణ, సలీం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్ళుగా జిల్లా నుండి ఎంపికైన అభ్యర్థులు

# నేడు హాజరు కావాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విజయనగరం:(మనసులోమాట): డిసెంబర్14::కొత్తగా ఏర్పడిన విజయనగరం జిల్లాలో కానిస్టేబుళ్ళుగా ఎంపికైన స్థానిక పురుష, మహిళా అభ్యర్థులు రేపు డిసెంబర్ 15న జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఉదయం 5గంటలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ డిసెంబర్ 14న ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ మాట్లాడుతూ – కొత్తగా ఏర్పడిన విజయనగరం జిల్లాలో కానిస్టేబుళ్ళుగా ఎంపికైన స్థానిక పురుష, మహిళా అభ్యర్థులు విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద రేపు అనగా డిసెంబర్ 15న ఉదయం 5గంటలకు అభ్యర్ధితో పాటు మరొక ఇద్దరు (వారి తల్లితండ్రులు లేక వారి దగ్గర బంధువుల్కెనటువంటి అక్క, అన్న లాంటి వారు) మొత్తం ముగ్గురు హాజరుకావాలన్నారు. హాజరయిన అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులకు పోలీసు వారే టిఫిన్ మరియు భోజనాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. పురుష అభ్యర్థులు నీట్ షేవింగ్ మరియు కటింగ్ లో రావాలన్నారు. ఇక్కడ నుండి వారిన సురక్షితంగా విజయవాడ తీసుకువెళ్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16న మంగళగిరి బెటాలియన్ లోని పెరేడ్ మైదానంలో కానిస్టేబుల్ అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించి వారికి దిశానిర్దేశం చేస్తారన్నారు. అనంతరం అక్కడే అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. తదుపరి అభ్యర్థులను మరలా విజయనగరంకు తెసుకొని రావడం జరుగుంతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు తిరిగి వాళ్ళ సొంత ఊళ్లకు వెళ్లి, ఈ నెల 22 నుండి శిక్షణ ప్రారంభం కానుందని, కావున వారికి కేటాయించిన పిటిసి, డిటిసిలలో అభ్యర్థులు ఈ నెల 21న రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

# మంచి వక్తలను తయారు చేయాలి

## సమిష్టి పోరాటాలు అవసరం - జెవివి వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి



**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్14:** సమాజంలో జరుగు తున్న తప్పులను ప్రశ్నించాలంటే మంచి వక్తలను తయారు చేయాల్సిన బాధ్యత జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలపై ఉందని ఆ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మంచి వక్తలను తయారు చేయగలిగితే చైతన్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలో వక్త కార్యక్రమాలు నిర్వహించి మంచి ఉపన్యాసకులను తయారు చేయాలని జెవివి కార్యకర్తలకు ఆయన సూచించారు. సమిష్టి పోరాటాల ద్వారానే ఏదైనా సాధ్యపడుతుందని పంజాబ్, హర్యానా రైతులు నిరూపించారన్నారు. ప్రధాని మోడీ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది కాలం పాటు పంజాబ్, హర్యాన రైతులు నిర్విరామంగా చేసిన సమిష్టి పోరాటాల ఫలితంగా ఈ నల్ల చట్టాలను ప్రధాని మోడీ రద్దు చేశారని తెలిపారు.సమాజంలో జరుగుతున్న అంధవిశ్వాసాలను ప్రశ్నించాల్సిన బాధ్యత జెవివి కార్యకర్తలపై ఉందన్నారు.దురద ృష్టం కొద్దీ నిరీక్షరాస్యుల కంటే విద్యావంతులలో మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మిర్యాల కృషా?రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెవివి జాతీయ నాయకులు డాక్టర్ ఎంవిఆర్ క ృష్ణాజి, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ పైల రమేష్ రాజు, జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్,రాష్ట్ర నాయకులు గండ్రేటి లక్ష్మణరావు, గండ్రేటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరం



**అనకాపల్లి, డిసెంబర్ 14 (మనసు లో మాట):** అనకాపల్లి న్యూకాలనీ లోని రోటరీ హాల్ ప్రాంగణంలో ఆదివారం రోటరీ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. స్వచ్చందంగా 50 మంది రక్తదాతలు హాజరై రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపద సమయంలో ఎంతోమందికి బ్లడ్ చేరవేసి వారి ప్రాణాలను కాపాడడంలో రోటరీ సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందని తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కోరిబిల్లి పరి, స్వచ్చంద సంస్థ ప్రతినిధి గుండా సాయి, పలు స్వచ్చంద సంస్థ లు హాజరై సహకారం అందించడం జరిగింది. అనంతరం విజయవంతం గా మెగా రక్త దాన శిబిరం జరిపినందుకు రోటరీ క్లబ్ సభ్యులకు డిస్ట్రిక్ట్ రోటరీ బ్లడ్ బ్యాంకు మెమోంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి ప్రకాశరావు, ట్రైనర్ సత్యనారాయణ, క్లబ్ సభ్యులు సతీష్, కే.ఎల్.ఎన్ కుమార్, అధిక సంఖ్యలో రొటేరియన్స్ పాల్గొన్నారు.

### మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్ లోనే కొనసాగించాలని

# ఏడవ రోజు రిలే నిరాహార దీక్ష

## - సమావేశంలో మాట్లాడుతున్న బొడ్డేడ ప్రసాద్




**మునగపాక, డిసెంబర్ 14, మనసులో మాట..** మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్లోనే కొనసాగించాలని కోరుతూ వారు రోజులుగా సాగుతున్న రిలే నిరాహార దీక్ష ఏడవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో నాగులపల్లి, అరబుపాలెం, రాజుపేట, కాకరపల్లి, ఒంపోలు పేట, గ్రామాల నుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ గత వారం రోజులుగా మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్లో కొనసాగించాలని నిరాహారదీక్ష చేస్తున్న ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం దురదృష్టకరమని, ప్రభుత్వం పునర్ ఆలస్యం చేసి మునగపాక మండలాన్ని యధాతథంగా అనకాపల్లి రెవిన్యూ డివిజన్లో కొనసాగించాలని, దసల వారిగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రసాద్ హెచ్చరించారు. రేపు అనకాపల్లిలో జరిగే వైయస్సార్సీపి భారీ పాదయాత్రకు మునగపాక మండలం నుండి ప్రతి పంచాయతీ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, కసింకోట మాజీ సర్పంచ్ మల్ల బుల్లిబాబు, స్థానిక జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు, అర భూపాల్ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, మూలపేట సర్పంచ్ బి శెట్టి గంగప్పల నాయుడు, వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మునగపాక పాల సంఘం అధ్యక్షుడు మల్ల సంజీవరావు, పా టి పల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు, సూరిశెట్టి రాము, వెంకటాపురం సర్పంచ్ సుందరపు నీలకంఠ స్వామి, తిమ్మరాజుపేట జగన్, రాజాను బుజ్జిబాబు, దిమ్మల శివ, బొద్దకు శ్రీరామ్మూర్తి, నరాల శెట్టి సూర్యనారాయణ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్త్రీ వివక్షలేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - నవసేతన్-40 జెండర్ కార్యక్రమంలో ఎపిఎం అప్పయ్యమ్మ పిలుపు



**హుకుంపేట డిసెంబర్ 14 (మనసులు మాట)..** స్త్రీ వివక్షలేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపిఎం అప్పయ్యమ్మ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక మహిళ సమాఖ్య మండలి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన నవసేతన్-40 జెండర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళా సంఘాల సభ్యులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సాధికారతకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని అన్నారు. స్త్రీలకు అన్ని రంగాల్లో సమాన స్వేచ్ఛ, అవకాశాలు లభిస్తే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా 'మన డబ్బులు-మన లెక్కలు' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న మహిళలకు పొదుపులు, రుణాలు, ఖాతాల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టి. నాగ వెంకటలక్ష్మి, మేరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అనకాపల్లి లో వాక్ ఫర్ నేచర్ కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 14 (మనసులో మాట):** అనకాపల్లి లో గ్రీన్ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన "వాక్ ఫర్ నేచర్ " కార్యక్రమం ఘనంగా జరిగింది. వాక్ ఫర్ నేచర్ కార్యక్రమం అనకాపల్లి జివిఎంసి హైస్కూల్ నుంచి బయలుదేరి మెయిన్ రోడ్డు, రింగ్ రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు ల మీదుగా సాగింది. పర్యావరణ పరిరక్షణ లో చైతన్యవంతులు కావాలని ప్లేకార్డులు చేతపట్టుకొని పెద్ద ఎత్తున నినదించారు. ముందుగా ప్రముఖ ఇఎన్ టి వైద్యులు, వివేకానంద మెమోరియల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి జెండా ఉపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ రాబోయే తరలాకు మంచి భవిష్యత్ ఇచ్చేందుకు పకృతి సమతుల్యతను కాపాడు కోవాలన్నారు.అన్ని జీవుల మనుగడకు పకృతి అవసరమన్నారు. జీవరాశుల ఆరోగ్యానికి, సుస్థిర అభివృద్ధి కి సహజ వ్యవస్థ అవసరమన్నారు.వనరుల విధ్వంసం ఫలితం గా పర్యావరణ, జీవవైవిధ్యం ప్రమాదంలో పడే అవకాస ముందని ఆయన అన్నారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం పెంచడం, మొక్కలు నాటడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్న అనకాపల్లి గ్రీన్ క్లబ్ వారు స్ఫూర్తిదాయకం అన్నారు. గ్రీన్ క్లబ్ సలహదారు, రిటైర్డ్ ఆటవీ శాఖ రేంజర్ బి. వినోద్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జాగృతితో అందర్నీ చైతన్యపరుస్తూ గ్రీన్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు అచరణీయమన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్, భోగలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మెన్ కాండ్రేగుల సత్యనారాయణ, ఆర్ఎంపి వైద్యుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు, కె. నూకయ్యశెట్టి, ఎ. శ్రీనివాస్, పెంటకోట సతీష్, గంట్ల కృష్ణ, వై. సంతోష్, రావూరి అనిత, కర్రి నీలవేణి, కె. అనిత ఆధికసంఖ్యలో గ్రీన్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం

**కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్14:** మండల కేంద్రమైన కోటవురట్లలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నిరుపయోగంగా ఉంటుంది.కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం మండలాలు ఈ ప్రాజెక్టు పరిధిలో ఉండేవి.మాకవరపాలెం మండలాన్ని నర్సీపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లో విలీనం చేసారు.కోటవురట్ల ప్రాజెక్ట్ ను తీసుకువెళ్లి నక్కపల్లి ప్రాజెక్ట్ లో గత వైసిపి ప్రభుత్వంలో కలిపివేశారు అప్పటినుంచి ఇది నిరుపూ ఉంది. దీనిని సుమారు రూ. 45 లక్షలతో నిర్మించారు. నిరుపయోగంగా ఉండడంతో దీని చుట్టూ తుప్పలు బలిసి విషసర్పాలు తిరుగుతున్నాయి. దీనిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వంద రోజులు కష్టపడితే భవిష్యత్తు మీదే



**రావికమతం డిసెంబర్ 14 (మనసులో మాట)..** వందరోజుల కష్టపడితే భవిష్యత్తు బంగారు బాట అని కొత్తకోట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ సూచించారు. కొత్తకోట హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు శనివారం ప్రధానోపాధ్యాయులు వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాఠశాల వేళలో శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఇళ్లకు వచ్చిన విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. టీవీలు, మొబైల్ ఫోన్లు, ఆటలపై విద్యార్థులకు దృష్టి మరలకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మేధావి వర్గం రూపొందించిన పదవ తరగతి 100 రోజుల యాక్షన్ ప్లాన్ పై విద్యార్థులు పట్టు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో తుప్పలు తొలగింపు



**రావికమతం డిసెంబర్ 14 (మనసులో మాట):** మండల కేంద్రం ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో ఆదివారం పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలు తొలగించారు. ఈ వసతి గృహంలోని ఇద్దరు విద్యార్థినిలు కోతులు గాయపరిచిన విషయం తెలిసిందే. వసతి గృహంలో పిచ్చి మొక్కలు, చెట్లు ఎపుగా పెరిగినందున కోతులు వసతి గృహంలో ప్రవేశిస్తున్నాయని నర్సీపట్నం డివిజన్ ఏ ఎస్ డబ్ల్యు బాబురావు గుర్తించారు.. ఈ మేరకు నర్సీపట్నం డివిజన్ పరిధిలోని రాష్ట్ర సిబ్బందిని ఆదివారం స్థానిక వసతి గృహానికి ఆదివారం తీసుకొచ్చారు.ఏ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . హాస్టల్ లోకి కోతులు రాకుండా ఇద్దరు సిబ్బందిని కాపలాగా ఉంచుతున్నామన్నారు. ఈ కారణంగా కోతులకు భయపడి ఇళ్లకు వెళ్లిపోయిన విద్యార్థినిలు తిరిగి రావాలని ఆయన కోరారు. వీరికి రక్షణగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గెంజి మోదీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అనకాపల్లి లో 'ఎడతెగని జ్ఞాపకాలు' పుస్తకావిష్కరణ



**అనకాపల్లి, డిసెంబర్ 14 (మనసులో మాట):** అనకాపల్లి శ్రీ వివేకానంద హాల్లో ఆదివారం ప్రముఖ రచయిత కోరాడ అప్పలరాజు వ్రాసిన "ఎడతెగని జ్ఞాపకాలు" అనే పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిలుగా మాజీ పార్లమెంటు సభ్యురాలు, ప్రముఖ గైనాకాల్జిట్ డాక్టర్ బి. వి సత్యవతి, వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, ప్రముఖ ఇఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ కె.విష్ణుమూర్తి, మెరుగుమిల్లి వెంకటేశ్వరరావు, అనకాపల్లి ఎంఇఓ కోటేశ్వరరావు, పృధ్వీరాజ్, మువ్వల రాంబాబు తదితరులు "ఎడతెగని జ్ఞాపకాలు" పుస్తకాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో సాహితీ అభిమానులు పాల్గొన్నారు.



### మార్గశిరసంగీతోత్సవం

# వాయులీన దినోత్సవం

**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్14:** పట్టణంలోని ఉత్తరాదిమఠం (కానుకుర్తిసత్రం)లో మార్గశిర సంగీతోత్సవం మరియుప్రపంచ వయోలిన్ దినోత్సవం సందర్భంగా శాస్త్రీయసంగీత కచేరిలను రోటరి ద్వారంనరసింగరావు స్కూల్ ఆఫ్ సొసైటి ద్వారా నడుపబడుతున్న రోటరిదశిగిపేర్రాజు మ్యూజిక్ అకాడమీ నిర్వహించింది. ఈకార్యక్రమంలోపాల్గొన్న అకాడమీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ డి.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూసంగీతం నేర్చుకోవడంవలనకలుగు ప్రయోజనాలు వివరించారు. అకాడమీ నూతనశాఖను కానుకుర్తిసత్రంలో నిర్వహించడంవలన పరిసరప్రాంతాలవారు సంగీతం నేర్చుకునే అవకాశంకలుగుతుందన్నారు.అకాడమీప్రిన్సిపాల్.మండపాక రవి మాట్లాడుతూ మార్గశిర మాస సంగీతం ముఖ్య ఉద్దేశ్యం ,దక్షిణాదిలో సంగీత సభలను గురించి తెలిపారు.ఉత్సవంలోభాగంగా అకాడమీ వయోలిన్ అధ్యాపకులు భానుహర్ష వయోలిన్ సోలో, మోడేకుర్తి వెంకటకామేశ్వరరావు వేణుగానం,కేఏ.పద్మప్రియ గాత్ర సంగీతంలో త్యాగరాజకీర్తన శోభిల్లు సప్తస్వర గానంచేసి అందులో గలవిశేషాలు వివరించారు.భానుహర్ష, మండపాకరవి మృదంగంతో సహకరించారు.రొటేరియన్‌లు,ఫ్రెండ్స్ ఫైనార్ట్స్ అసోసియేషన్ సభ్యులు ధవళసర్వేశ్వరరావు, మహేశ్వరరావు, బ్రాహ్మణసంఘం సభ్యులు పప్పుభోగారావు తదితరులు సంగీతవిద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి సభ్యత్వంతో

# బాధిత కుటుంబానికి అండ

## - రూ.5లక్షల చెక్కును అందించిన ఎంపీ కలిశెట్టి



**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్14:** దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.ఎచ్చెర్ల నియోజకవర్గం, తెప్పలవలస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ధర్మవరపు కృష్ణుడు ఇటీవల అకాల మరణం చెందిన విషయాన్ని గ్రామ నాయకులు మండపాక కనకారావు గారు, డాక్టర్ నాగేశ్వరావు గారు ఎంపీ ద ృష్టికి తీసికెళ్లడం జరిగింది. ఎంపీ కలిశెట్టి వెంటనే పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లి,పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనకు మెచ్చి, నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా ప్రజలు ముందుకు వచ్చి కేవలం 100 రూపాయలుతో సభ్యత్వాన్ని పొందారన్నారు. ఒకేసారి కోటి మందికి బీమా క్లెయిమ్ చేసిన ఘనత జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేష్‌దేనని అన్నారు.కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని,ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ విద్యా ,వైద్యం,ఉపాధి తదితర సంస్కరణలు చేపడుతున్నారని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలనే బాధిత కుటుంబానికి పార్టీ అండగా నిలబడిరదని అన్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ మండపాక కనకారావు, శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి బానోజి నాయుడు, గ్రామ మాజీసర్పంచ్ నాగేశ్వరావు ,టిడిపి ముఖ్య నాయకులు ముక్కు ఆదినారాయణ,దుంగ వెంకట్రావు, రమణారావు, గ్రామ పెద్దలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### ఏపిఆర్ స్కూల్ పెదబయలు 1990-91 బ్యాచ్ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్



**పెదబయలు డిసెంబర్14 మనసులో మాట:** పెదబయలు ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి మరుపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తు తెచ్చుకొని ఉల్లాసంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. సుమారు 34 ఏళ్ల తర్వాత అందరూ ఒక చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తపరిచారు. ఆటపాటలు, థింసా న్రుత్యాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడిగా గడిపారు. లిఅమరులైన మిత్రులకు నివాళు లులితమతో పాటు చదువుకుని వివిధ అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందిన మిత్రులను స్మరించుకుంటూ పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. భవిష్యత్తులో తమమిత్రులకు ఎవరికైనా ఎటువంటిసహకారం కావాలన్నా అందించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. తాము చదువుకున్న పాఠశాలకు కల్పించాల్సిన వసతులపై చర్చించి భవిష్యత్తులో కల్పిస్తామని చెప్పారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ మాధవరావు, యంపిటిసి బొంజుబాబు, ప్రజాప్రతినిధులు జి.సూరయ్య, జయదేవ్, పూర్వం విద్యార్థులు ఫాల్గుణ, ధర్మారావు, అమృత రావు, లక్ష్మణరావు, చంద్రశేఖర్, రామన్న, కిరణ్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లి జివిఎంసి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**అనకాపల్లి, డిసెంబర్ 14 (మనసు లో మాట):** అనకాపల్లి కూరగాయల మార్కెట్ సమీపంలోని కళ్యాణ మండపంలో ఆదివారం జివిఎంసి హై స్కూల్ (1989-90) పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. ముఖ్యఅతిథిలుగా గవర్నర్ ప్రత్యేక రక్షణ అధికారి, ఏఎస్పి కోన రఘు, బంగారు వర్తక సంఘ నాయకుడు, సత్యనారాయణపురం కళ్యాణ గిరి కనకదుర్గమ్మ దేవాలయం చైర్మన్ కోటిపల్లి కిషోర్ తదితరులు హాజరయ్యారు. ముందు గా పూర్వవిద్యార్థులు వారికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు విశేషం గా అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో జివిఎంసి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రేపటి నుండి ధనుర్మాస పూజలు

**చోడవరం, డిసెంబర్ 14(మనసులో మాట) :** స్థానిక శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి ఆలయంలో ఈ నెల 16 నుండి ధనుర్మాస పూజలు ప్రారంభ మవుతాయని ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 1.23 గంటల నుంచి ధనుర్మాస ఘడియలు ప్రారంభం అవుతున్నాయన్నారు. 17వ తేదీ బుధవారం తెల్లవారు జాము నుంచి కేశవస్వామి ఆలయంలో తిరుప్పావై పాశు రములు పఠించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. రానున్న జనవరి నెల 14వ తేదీన ధనుర్మాస ఘడియలు ముగుస్తున్నట్టు ఆదివారం నాటి ప్రకటనలో తెలియజేశారు. భక్తులు ధనుర్మాసం నెల రోజుల పాటు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తరలించాల్సిందిగా ఆయన కోరారు.


## తురువోలు హైస్కూల్ లో చిన్నారి డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభం



**చీడికాడ, డిసెంబర్ 14, (మనసులో మాట)** మండలం తురువోలు హైస్కూల్లో మందులపై అవగాహన,ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కొరకు ఈ కార్యక్రమం డిజైన్ చేయబడింది. విద్యార్థులకు కామన్ గా వచ్చే డిసీజెస్ పైన అవగాహన కల్పిస్తూ వాటికి సంబంధించిన మందులను ఎలా వాడాలో,ఏం వాడాలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెన్నుపూస బ్రహ్మారెడ్డి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవిర్ కృష్ణాజీ (ప్రముఖ సైకాలజిస్ట్) డాక్టర్ ఎం మానస ఎండి పిజీషియన్ ,మానస హాస్పిటల్, అనకాపల్లి వారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ సోమేష్ , (అనకాపల్లి జిల్లా జన విజ్ఞాన వేదిక, ప్రధాన కార్యదర్శి) వ్యవహరించనున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని సంవత్సరం అంతా నిర్వహిస్తామని సోమేష్ తెలియజేశారు. స్థానిక పీహెచ్ సి డాక్టర్లు, మెడికల్ సిబ్బంది సపోర్ట్ తో ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుంది. డాక్టర్ బ్రహ్మారెడ్డిగారు కొన్ని టెక్నిక్స్ విద్యార్థులకు నేర్పించడం జరిగింది. ప్రతి నెలా ఒకరోజున డాక్టర్ల సహాయంతో ప్రత్యేక ప్రోగ్రాం కూడా నిర్వహిస్తారు.వీటికి అవసరమైన aprones, మరియు స్టెతస్కోప్స్,గ్లౌస్, first aid kits, మందులు సోమేష్ గారు తన స్వంత నిధులు 15000తో సమకూర్చారు.

## ప్రగడ నాగేశ్వరరావు ఆరోగ్యంగా ఉండాలని శ్రీకాళహస్తి దేవస్థానంలో రుద్రాభిషేకం

రుద్రాభిషేకం చేయిస్తున్న శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బిలా స్రవంతి



**మునగపాక, డిసెంబర్ 14, మనసులో మాట..** ఎలమంచిలి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ శ్రీకాళహస్తి దేవస్థానంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బిలా స్రవంతి రుద్రాభిషేకం చేయించారు. పదిమంది మేలుకోరే మా నాయకుడు ప్రగడ నాగేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కార్యకర్తలకు అండగా ఉండేలా శ్రీకాళహస్తీశ్వరుడు నిండు ఆశీస్సులు అందించాలని స్రవంతి రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు.

# స్నేహ బంధము ఎంత మధురం
## అది చెదిరిపోదు కరిగిపోదు జీవితాంతం

- 1983, 84 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు కొండకర్లలో
- 1987, 88 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు రాజమండ్రి పాపికొండల్లో
- 1996, 97 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు వాడ్రాపల్లి పారిపల్లి అమ్మ గుడి దగ్గర



**మునగపాక, డిసెంబర్ 14, మనసులో మాట..** మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 1983, 84 సంవత్సరములో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కొండకర్ల ఆవ పరివాహ ప్రాంతంలో, 1987, 88 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు రాజమండ్రి పాపికొండలు ప్రాంతంలో, 1996, 97 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు వాడ్రాపల్లి పారిపెల్లమ్మఆలయ ప్రాంగణంలో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. అలాగే ఎన్నోసంవత్సరాలుగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉద్యోగ వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట చేరి ఆత్మీయ సమావేశం చేసుకున్నారు. ఎక్కడెక్కడో ఉండి ఒక చోటికి చేరి ఒకరినొకరు పలకరించి పలకరించి పోయారు. ఆత్మీయ లింగణం చేసుకున్నారు. చిన్ననాటి చిలిపి శ్రేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఏరా పిల్లలు ఎలా ఉన్నారు, ఏమి చేస్తున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది అని కుశల ప్రశ్నలతో ముచ్చటించుకున్నారు. విద్య నేర్పిన గురువులను ఆట పట్టించిన వైనాన్ని నెమరు వేసుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ పాటల పాడుకున్నారు. విద్య నేర్పిన పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మనతో చదువుకున్న కుటుంబాల పిల్లలకు ఇబ్బందులు ఉంటే వారికి సాయం చేయాలని ఆకాంక్షించారు. 1983 84 10వ తరగతి విద్యార్థుల్లో పద్మకృష్ణ, లోకేష్, భీమర శెట్టి శ్రీనివాసరావు, ఏవి సాంబశివరావు, మొతిక మల్లికార్జున రావు పాల్గొనగా, 1987, 88 బ్యాచ్ విద్యార్థుల్లో మొల్లేటి భోగేష్, మల్ల కృష్ణ, వేగి వీరునాయుడు, పెంటకోట జగన్మోహన్రావు, సూరిశెట్టి సుధారాణి, బుద్ధ సరోజిని, కాండ్రేగుల సంధ్య, పెంటకోట హేమలత తదితరులు పాల్గొన్నారు. 1996, 97 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల్లో ఆడారి కాశి బాబుతో సహా పలువురు పాల్గొన్నారు.





## 16 న అనకాపల్లి లో నిర్వహించే లక్ష ప్రదర్శన కార్యక్రమాన్ని
# విజయవంతం చేయాలి

- శ్రీ జగన్నాథస్వామి దేవస్థాన చైర్మెన్ దాడి బుజ్జి పిలుపు



**అనకాపల్లి, డిసెంబర్ 14 (మనసు లో మాట):** రెండున్నర శతాబ్దాల చరిత్ర కల్గి అతి పురాతన అనకాపల్లి గవరపాలెం శ్రీ జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 16 నుంచి నిర్వహించే ధనుర్మాసోత్సవాలు పురష్కరించుకొని జరిపే లక్ష ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ దాడి బుజ్జి అన్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈనెల 16 నుంచి జనవరి 16 వరకు ధనుర్మాసోత్సవం పురష్కరించుకొని ఈ లక్ష ప్రదర్శన కార్యక్రమం ఆలయ ప్రాంగణం చుట్టూ జరుగుతుందని ఆయన తెలియజేశారు. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ ) సూచనల మేరకు మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రెండు వందల ఇరవై సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయంలో జరిగే ఈ లక్ష ప్రదర్శన కార్యక్రమం లో అధికసంఖ్యలో భక్తులు హాజరై స్వామి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ లక్ష ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, ఆలయ ధర్మకర్తలు బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాండ్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, బుగతా కోటేశ్వరరావు, ఎండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి సుబ్రహ్మణ్యం, బొడ్డేడ చలపతిరావు, ఆలయ అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తాం

- మునగపాక పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ విల్లూరి నూకనరసింగరావు



**మునగపాక, డిసెంబర్ 14, మనసులో మాట..** మునగపాక తెలుగుదేశం పార్టీ పార్టీ ఆఫీసులో గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ అధ్యక్షతన గ్రామ తెలుగుదేశం పార్టీ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్ కి పిఎసిఎస్ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా వ్యవహరించడం జరిగినది. తెలుగుదేశం పార్టీ తరపున గత 18 సంవత్సరాలుగా ఎడ్ల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఎటువంటి విభేదాలు లేకుండా విల్లూరు నూక నర్సింగరావు సమక్షంలో కమిటీని నిర్వహించడం జరిగింది . ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా పెంటకోట విజయ్ ఉత్సవ కమిటీ చైర్మన్గా దాడి అప్పలనాయుడు, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులుగా కోరుకొండ రాంప్రసాద్, వేగి రమణబాబు, క్యాషియర్ గా ఉల్లూరు నూక నరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పెంటకోట శ్రీరామ్మూర్తి , ఆడారి కన్నబాబు సెక్రెటరీగా దాడి శివ, ఆడారిగోవిందా రిఫరల్ గా ఆడారి రామప్ప నాయుడు, వెలగా మురళి, ఆడారి లక్షణరావు ఆర్గనైజర్స్ గా కాంద్రేగులు భాగ్యరాజు, బోడ్డెడ ప్రసాద్, సరగడం జగ్గా, నియమించడం జరిగినది ఈ ఎడ్లపల్లి పోటీల్ని గౌరి యూత్, జూనియర్ హై టెక్ యూత్, అగ్ని స్టార్స్ యూత్ వీళ్ళ సమక్షంలో నడిపించవలసిందిగా నిర్ణయం తీసుకోవడం జరిగినది.

# ఉపాధ్యాయులత సంఘటితంగా ఉండాలి..

ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు...




**కశింకోట, మనసులో మాట డిసెంబర్ 14:** ఉపాధ్యాయులంతా సంఘటితంగా ఉండాలని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. ఆదివారం ఉమ్మడి విశాఖ జిల్లా ప్రోగ్రెసివ్ రికగ్నైజేడ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బయ్యవరం ఫారెస్ట్ శారదవనంలో వన మహోత్సవ సమారాధన కార్యక్రమం ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డిజి నాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఇలాంటి వన మహోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, ఉపాధ్యాయులు అంతా సంఘటితంగా ఉండడానికి ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహ పూరిత వాతావరణంలో ఏర్పాటు చేయడానికి ఇది ఒక మంచి వేదికన్నారు. మహిళ ఉపాధ్యాయులకు రిటైర్ అయ్యేవరకు చైల్డ్ కేర్ లీవ్ ఉపయోగించుకునే జీవో త్వరలో వస్తుందని, సర్వీస్ రూల్స్ సాధించడానికి ఉన్న అడ్డంకులు తొలగించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే మన ఉపాధ్యాయ సోదరులందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టెట్ విషయంలో ఉపాధ్యాయులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మాట్లాడడం జరిగిందన్నారు. 2004 సంవత్సరం ముందు నియమించబడిన ఉపాధ్యాయులందరికీ కూడా ఓ.పి.ఎస్ అమలకు సంబంధించిన జీవో త్వరలో వస్తుందన్నారు.సిపిఎస్ విషయంలో కూడా తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఆర్థికపరమైన బకాయిలు కూడా విడతల వారిగా ఇచ్చే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ ఈచ్ వన్ - క్యాచ్ టెన్ స్లోగన్ తో సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు, మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేకమైన బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ డిజి నాథ్, గౌరవ అధ్యక్షులు కాశీ , విశాఖ జిల్లా అధ్యక్షులు మడ్డు శ్రీను, కార్యదర్శి నాగేశ్వరరావు ,అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పెద్ది నాయుడు,ఏఎస్ఆర్ జిల్లా ప్రెసిడెంట్ యు. వి.గిరి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.



## టిడిపి నేతలు విజయ్, నర్సింగరావుకు
# రైతులు సత్కారం

**మునగపాక, డిసెంబర్ 14, మనసులో మాట..** మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్, మునగపాక పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి విల్లూరి నూకనరసింగరావులను తంపర మూలసంఘం రైతులు ఆదివారం సత్కరించారు. ఇటీవల ఇద్దరు నాయకులకు పదవులు రావడంతో రైతులంతా సత్కరించి రైతులు అవసరమైన సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని విన్నవించారు. నూతనంగా పరమూలమూల సంఘ అధ్యక్షులుగా మల్ల ప్రసాద్, ఆడారి రామసూరి అప్పలనాయుడు, ఆడారి ముసలి నాయుడు మొత్తం 12 మందితో కమిటీని ఎంపిక చేయడం జరిగినది. కమిటీ అయిన అనంతరం మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ గారికి పిఎసిఎస్ అధ్యక్షులు ఉల్లూరు నూక నరసింహారావు సన్మానం చేయడం జరిగినది గత పాలకవర్గం సంవత్సరం పాటు కష్టపడి పనిచేసిన సరగడం జగన్నాథరావు దొడ్డి గణేష్ లకు కూడా అభినందించడం జరిగినది.

## రెండవ రోజు ఉత్సాహభరితంగా
# టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్



**పాడేరు డిసెంబర్ 14 (మనసులో మాట)..** ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగింది. రెండవ రోజు అయిన డిసెంబర్ 14, 2025న జరిగిన పోటీలను మండల విద్యాశాఖ అధికారి మోరీ జాన్ గాదు పరిశీలించి, స్వయంగా బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ను లెదర్ బాల్తో ప్రొఫెషనల్ క్రికెట్ తరహాలో తొలిసారిగా ఉపాధ్యాయుల కోసం నిర్వహించడం విశేషమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకు ఈ విధమైన నాణ్యమైన క్రీడా అవకాశాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాంగి సూరిబాబు మాట్లాడుతూ, మండల స్థాయిలో జరిగే ఈ పోటీల ద్వారా ఎంపికైన జట్లు డివిజన్, జిల్లా, అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ జి పి కార్యదర్శి కొండబాబు, పీఇటి %ఉ% పీడీ ల అసోసియేషన్ ఆర్గనైజేషన్ కార్యదర్శి భూపతి రాజు, వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొని క్రీడా పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదం

## కారు-ద్విచక్ర వాహనం ఢీ ఇద్దరికి గాయాలు



**హుకుంపేట డిసెంబర్ 14 (మనసులు మాట)**హుకుంపేట మండలంలోని కొట్నాపల్లి పంచాయతీ పరిధిలోని పెదగరువు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ద్విచక్ర వాహనంపై గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, పెదగరువుకు వెళ్తున్న అనంతగిరి మండలం పైనంపాడు పంచాయతీ దుర్గం గ్రామానికి చెందిన బోయిని రాజారావును పాడేరు నుంచి అరుకు వైపు వెళ్తున్న టూరిస్టుల కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఢీ కొట్టిన సమయంలో ద్విచక్ర వాహనదారుడు కిందపడిపోగా, కారు అదుపుతప్పి పాఠశాల ప్రహరీ గోడను ఢీకొంది.ఈ ప్రమాదంలో బోయిని రాజారావుకు కుడికాలు విరగగా, కారులో ప్రయాణిస్తున్న సాయి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని కారు నుంచి బయటకు తీసి 108 అంబులెన్స్, పోలీసులకు సమాచారం అందించారు. గాయపడిన వారిని పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు చెరుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## మూలపేట శ్రీ కోదండ సీతారాముల ఆలయానికి
# 25 వేల రూపాయలు విరాళం

- విరాళం అందజేస్తున్న కాండ్రేగుల గాంధీ రత్నం దంపతులు



**మునగపాక, డిసెంబర్ 14, మనసులో మాట..** మండలంలో గల మూలపేట శ్రీ కోదండ సీతారాముల వారి గుడికి పెయింటింగ్ కి విరాళం ఇచ్చిన దాతలు కాంద్రేగుల సాంబమూర్తి (లేటు) జగదీశ్వరి కుమారుడు గాంధీ రత్నం దంపతులు 25000 విరాళం ఇచ్చారు. వారికి వారు కుటుంబ సభ్యులకి సీతారాముల వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోయిలాడ శంకరరావు, ఎల్లపు నాయుడు, పీల శ్రీనివాసరావు, శరగడం ఉమా, కొయిలాడ చిన్నప్పల నాయుడు, ఎల్లపు నాగేశ్వరరావు, బీశెట్టి నాగేంద్రబాబు, బీసెట్టి కేశవ అప్పారావు రైతులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో

# 'సంసద్ క్రీడా మహోత్సవ్ 2025'

- ▸▸ రేపట్నుంచి 21వ తేదీ వరకు పోటీలు నిర్వహణ
- ▸▸ 21 న మారథాన్ నిర్వహణ ▸▸ 22 న ముగింపు వేడుకలు
- ▸▸ ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో 'సంసద్ క్రీడా మహోత్సవ్ – 2025' ను జిల్లాలోని 18 మండలాల, జిల్లా కేంద్రంలో ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు ఘనంగా క్రీడా వేడుకలు, డిసెంబరు 22 న ముగింపు వేడుకలు నిర్వహించనున్నట్లు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. యువతలో క్రీడలపై ఆసక్తి పెంపు, ఆరోగ్యం-ఫిట్‌నెస్ ప్రోత్సాహం, గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించడం ఈ మహోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు. మొత్తం 18 మండలాల్లో విభిన్న క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబరు 21న జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో మహిళల, పురుషుల మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురుషులకు 5 కి.మీ. మారథాన్, మహిళలకు 3 కి.మీ. మారథాన్ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమవుతాయని తెలియజేశారు. ఈ నెల 22 న ఆర్ట్స్ కళాశాలలో అవార్డు ప్రదానోత్సవం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్: %https://sansadkhelmahotsav.in/ ఈ మహోత్సవంలో భాగంగా అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో-ఖో, టెన్నికాయిట్ (మహిళలు), త్రోబాల్, వాలీబాల్, యోగా వంటి 10 క్రీడా విభాగాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కనీసం ఐదు క్రీడల్లో ప్రతి మండలంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, వాటిలో యోగా విభాగం తప్పనిసరిగా ఎంపిక చెయ్యాలని కోరడం జరిగిందన్నారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో మండల స్థాయిలో, 19, 20, 21 తేదీల్లో జిల్లా స్థాయిలో క్రీడా విభాగాల పోటీలు జరుగుతాయన్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకు 21వ తేదీన మారథాన్, 22న ముగింపు వేడుకలు అదే ప్రాంగణంలో జరగనుందని, ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. క్రీడలు నిర్వహణ నేపథ్యంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు సంసద్ క్రీడా మహోత్సవ్ పోస్టర్‌ను విడుదల చేసినట్లు క్రీడా పోటీల నిర్వాహకులు హసీనా షేక్ తెలిపారు. జిల్లాలో పాఠశాల విద్య, జిల్లా పంచాయతీ రాజ్, క్రీడా సంస్థల సంయుక్త సమన్వయంతో పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు చేయబడు తున్నాయని జిల్లా క్రీడాసాధికారిక అధికారి డీఎంఎం శేషగిరి వెల్లడించారు.



## భోజనశాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ


### కాపు కళ్యాణమండపం ప్రారంభించిన మంత్రి సుభాష్, ఎంపీ బోస్, ఎమ్మెల్సీ త్రిమూర్తులు

**రామచంద్రపురం(మనసులో మాట), డిసెంబర్ 14..** మండలంలో అన్నయ్యపేట గ్రామంలో నిర్మించిన కాపు కళ్యాణ మండపాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, సంయుక్తంగా ఆదివారం ప్రారంభించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ కళ్యాణ మండపంలో భోజనశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి గతంలో ఎంపీ సుభాష్ చంద్రబోస్ తన నిధుల నుంచి రూ. 30 లక్షలు, అప్పటి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు రూ.25 లక్షలు మంజూరు చేశారని పలువురు కాపు నాయకులు వెల్లడించారు. భోజనశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు హామీ ఇచ్చిన మంత్రి సుభాష్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత కాపు నాయకుడు దివంగత వంగవీటి రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పిల్లి సూర్య ప్రకాష్, ఎంపీపీ అంబటి భవాని, గ్రామ సర్పంచ్ పెమ్మిరెడ్డి నాగేశ్వరరావు ( దొరబాబు), సలాది శ్రీనివాసరావు, శేఖా బాబ్జి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రండి... ప్రధాని తో మాట్లాడండి

## 'పరీక్షా పే చర్చ'లో పాల్గొనే అవకాశం ఆన్‌లైన్‌లో వివరాల నమోదుకు అవకాశం

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 14:** ప్రధాన మంత్రితో నేరుగా మాట్లాడాలనుకుంటున్నారా, ఇప్పుడు ఆ అవకాశం మీ చేతుల్లోనే ఉంది. మీరు చేయాల్సిందల్లా ప్రధానమంత్రి 'పరీక్షా పే చర్చ' యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు కావాలి. ఏటా పరీక్షలకు ముందు 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. దేశ వ్యాప్తంగా బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా సంభాషించనున్నారు. పరీక్షలను సమర్థంగా, ఒత్తిడి లేకుండా ఎదుర్కోవడం, చిరునవ్వుతో పరీక్షలకు సమాధానాలు రాయడం ద్వారా విద్యార్థులకు పరీక్షలు అంటే భయాన్ని తొలగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు 6 నుంచి 12 తరగతుల విద్యార్థులు అర్హులు. విద్యార్థులు తమ ప్రశ్నను ప్రధానమంత్రిని నేరుగా అడగవచ్చు. ప్రశ్న గరిష్టంగా 500 అక్షరాలలోపు ఉండాలి. ఇందులో తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు కూడా పాల్గొనవచ్చు. వారి ఎంట్రీలను కూడా ఆన్‌లైన్‌లో పంపే అవకాశం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కల్పించింది. వీటిలో మంచి




ప్రశ్నలను ఎంపిక చేసి అర్హులను నిర్ణయిస్తారు.

**విజేతలకు:**
'పరీక్షా పే చర్చ'లో విజేతలు నేరుగా ప్రధానమంత్రిని కలుసుకునే అవకాశాన్ని పొందుతారు. ప్రతి విజేతకు ప్రత్యేక కిట్ అందజేస్తారు. విజేతలకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు. విజేతలు ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి ఆటోగ్రాఫ్, ఫొటోతో కూడిన డిజిటల్ సావనీర్ పొందే అవకాశం ఉంది.

**లాగిన్ ఇలా చెయ్యండి:**
విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హెచ్‌టీటీపీఎస్://ఇన్నోవేటివ్‌ఇండియా. మైజీవోవీ.ఇన్ అని క్లిక్ చేయాలి. ఎంటర్ కాగానే క్లిక్ ఏజ్ స్టూడెంట్, టీచర్, పేరెంట్స్ అనే లాగిన్స్ కనిపిస్తాయి. వాటిలోకి ఎంటర్ కాగానే మీ మొబైల్ నెంబర్ లేదా జీమెయిల్ ఖాతాను పూర్తి చేయాలి. ఓటీపీతో లాగిన్ అయి క్లిక్ చేయాలి. ఓటీపీ రాగానే మళ్లీ లాగిన్ చేయాలి. స్టూడెంట్స్ నేరుగా ఫోన్ నెంబర్, జీమెయిల్ లేని సందర్భంలో టీచర్స్ లాగిన్ ద్వారా ప్రవేశ అవకాశం కల్పించారు. ఆన్‌లైన్లో నమోదు చేసుకునేందుకు 2026 జనవరి 11 వరకు గడువు ఇచ్చారు. విద్యార్థులు/ ఉపాధ్యాయులు /తల్లిదండ్రులు ప్రాథమిక సమాచారం వివరాలను పూర్తి చేయాలి. కార్యాచరణ వివరాలను పూర్తి చేసిన తర్వాత థీమ్‌ను ఎంచుకొని 500 అక్షరాల లోపు వివరించాలి.

## పొగమంచు పరిస్థితుల్లో విమానాల నిర్వహణకు

# సంసిద్ధత

### - రాజమండ్రి విమానాశ్రయంలో డ్రై రన్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** శీతాకాలంలో పొగ మంచు కారణంగా విమానాల ఆలస్యం లేదా అంతరాయాలు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రాజమహేంద్రవరం (మధురపూడి) విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల అథారిటీ (ఏఏఐ) ఆధ్వర్యంలో మాక్ డ్రై రన్ నిర్వహించినట్లు ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎన్ కే శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి విమానాశ్రయంలోని ఏటీసీ, సీఎన్ఎస్, ఆపరేషన్స్, ఇంజనీరింగ్, ఏఆర్ఎఫ్ఎఫ్ విభాగాలతో పాటు భారత వాతావరణ శాఖ, ఇండిగో ఎయిర్‌లైన్స్, అలయన్స్ ఎయిర్‌లైన్స్, ఏపీఎస్పీఎఫ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీలు (జీహెచ్ఏ), హెలిగో చార్టర్స్ వంటి అన్ని సంబంధిత వాటాదారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పొగమంచు పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రామాణిక కార్యాచరణ విధానాలు, ప్రతి విభాగం, వాటాదారుల పాత్రలు, బాధ్యతలు, అలాగే ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన సమన్వయం, మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాల కల్పనపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా విమానాల రాకపోకలను సురక్షితంగా, సమర్థవంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఈ డ్రై రన్ ఎంతో ఉపయోగపడుతుందని ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎన్ కే శ్రీకాంత్ తెలిపారు. భారత విమానాశ్రయాల అథారిటీ ప్రయాణీకులకు సురక్షితమైన, నాణ్యమైన విమానాశ్రయ సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.



# నేడు జిల్లాలో 'మీ కోసం'

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### -1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అర్జీల స్థితి తెలుసుకునే అవకాశం

### -జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు (సోమవారం) జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీ కోసం" కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతులను Meekosam.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అలాగే నమోదు చేసిన అర్జీల స్థితిని తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం పొందవచ్చన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు, అవసరాలు ఉన్న వారికి అనుకూల వసతులు కల్పించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 ద్వారా కూడా పలు పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నగరంలో అన్ని రోడ్లకు

### మరమ్మతులు

# చేపట్టాలి

- గుంతలు లేని రోడ్లుగా తీర్చిదిద్దాలి
- ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** నగరంలోని అన్ని రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతలు లేకుండా చేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో నగరంలోని రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నగరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారులైన టీటీడీ కల్యాణ మండపం రోడ్డు, ఏవీ అప్పారావు రోడ్డు, జాంపేట, గీతా అప్సర, ఆర్టీసీ కాంప్లెక్స్ పక్క రోడ్డైన సోమాలమ్మ ఆలయం రోడ్డు, జేఎన్ రోడ్డు, క్వారీ సెంటర్ నుంచి లాలా చెరువు రోడ్డులో ఎక్కువగా గుంతలు ఉన్నాయని, వాటన్నింటికీ మరమ్మతులు చేపట్టాలని అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు వివరించారు. వీటిపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్న కారణంగా సాధ్యమైనంత త్వరగా ఆయా రహదారులలో ఉన్న గుంతలను పూడ్చాలని సూచించారు. అవసరమైన చోట పూర్తి స్థాయిలో రోడ్లు నిర్మించాలని, మొత్తానికి నగరంలో గుంతలు లేని రోడ్లుగా అభివృద్ధి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజా అవసరాలు ఏంటో గుర్తించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రజా ఉపయోగకరమైన పనులు మాత్రమే చేస్తున్నామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో రోడ్లతో పాటు డ్రెయినేజీలు, కల్వర్టులు కూడా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు.



## మీ కోసం కాల్ సెంటర్

# 1100 సేవలను

## వినియోగించుకోండి..

### - కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ ( మనసులో మాట )డిసెంబర్ 14..** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం డిసెంబర్ 15న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 15, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించ బడుతుందన్నారు. పీ జీ ఆర్ ఎస్ కి రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరవ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. జిల్లా వాసులు పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు.

# నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం

**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 14:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమం ఈరోజు పిఠాపురం పట్టణంలో పాత బస్టాండ్ వద్దగల పాడా కార్యాలయంలో జరుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో అర్జీదారులు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ పిజిఆర్ఎస్కు నేరుగా హాజరు కాలేని వారికోసం ఆన్లైన్ లో అర్జీలు నమోదు చేసుకునేందుకు సదుపాయం ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ లో మీకోసం ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# థ్రెడ్ ఆర్ట్ లో ఎమ్మెల్యే బండారు చిత్రపటం

**- 15 రోజులు శ్రమించి రూపొందించిన యువకులు**

**కొత్తపేట (మనసులో మాట) డిసెంబర్14..** ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామానికి చెందిన యువకులు థ్రెడ్ ఆర్ట్ తొ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిత్రపటాన్ని రూపొందించి ఎమ్మెల్యే బండారుబండారు కు వాడపాలెం టిడిపి కార్యాలయం వద్ద బహూకరించారు. థ్రెడ్ ఆర్ట్ ను యూట్యూబ్ లో చూసి నేర్చుకుని చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బండారు కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అందుకు అభిమానంతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ థ్రెడ్ ఆర్ట్ ను ఆయన మెచ్చుకున్నారని యువకులు తెలిపారు. యూట్యూబ్ లో నేర్చుకునే ఇంత అద్భుతంగా రూపొందించడాన్ని ప్రశంసిస్తూ ఎమ్మెల్యే యువకులను అభినందించారు. ఈ ఆర్ట్ కు మరింత ప్రోత్సాహం అందిస్తామన్నరు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోటకూర సుబ్బరాజు, మండల టిడిపి అధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకానికి

# రూ. పదివేలు విరాళం




**కొత్తపేట (మనసులో మాట) డిసెంబర్ 14..** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి, రాజమహేంద్రవరం, చెందిన,డా. త్రిపురనేని రాజేష్ కుమార్, స్రవంతి దంపతులు , అన్నదాన పధకమునకు రూ.10, వేలు116 విరాళం ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి కి అందజేశారు. దాతలకు ఆశీర్వచనం చేయించి,శేష వస్త్రంతో సత్కరించారు..

# వైసీపీ శిలాఫలకం ధ్వంసం



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 14:** ముమ్మిడివరం మండలం గేదెల్లంక గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేరుతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని జనసేన పార్టీ నాయకుడు గుద్దటి జమ్మి ధ్వంసం చేయడం అత్యంత దారుణమని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకం ఉండగా, దానిని తొలగించడంపై దారుణమన్నారు. ప్రజాప్రతినిధిగా సేవలందించిన మాజీ ఎమ్మెల్యే పేరుపై ఉన్న శిలాఫలకాన్ని అనుమతి లేకుండా తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు.

## బాలిక వ్యక్తిగత రక్షణ కి

# ప్రభుత్వ పాఠశాలల్లో మార్షల్ ఆర్ట్స్

**ప్రవేశ పెట్టిన రాష్ట్ర మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ కర్రి పద్మాశ్రీ**





**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 14..** ప్రభుత్వ పాఠశాలలో బాలికల వక్తిగత రక్షణకు మర్షల్ ఆర్ట్స్ లో శిక్షణా ఇప్పించాలని శాసన మండలిలో కొరిన వెంటనే రాష్ట్ర వ్యప్తంగా ఉన్న పాఠశాలలో మర్షల్ ఆర్ట్స్ శిక్షణా కార్యక్రమాలు ప్రారంబించి సి.ఎం. చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ వెల్లడించారు. కాకినాడ శ్రీనగర్ నగరపాలక సంస్థ బాలికల పాఠశాలలో జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ సర్టిఫికెట్లు, ఇటివల జరిగిన నేషనల్స్లో మెడల్స్ సాధించిన క్రీడాకారుల సర్టిఫికెట్ల బహుకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి జిల్లా టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి అర్జునరావు అద్యక్షత వహించగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు దంపతులు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిధులను జిల్లా టైక్వాండో అసోసియేషన కార్యదర్శి అర్జునరావు, సభ్యులు పుష్పాగుచ్ఛాలు అందించి శ్రావాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం బ్లాక్ బెల్ట్ టెస్ట్ పాసైన క్రీడాకారులకు సౌత్ కోరియాలోగల టైక్వాండో ఇంటర్నేషనల్ కౌన్సిల్ నుండివచ్చి బ్లాడ్ బెల్ట్ ఫస్ట్ డెన్, సెంకడ్ డెన్ సర్టిఫికెట్లను ముఖ్యఅతిథి ఎమ్మెల్యే కర్రి పద్మశ్రీ క్రీడాకారులకు అందజేసారు. అదేవిదంగా ఇటివల రాయబరేలీలో జరిగిన నేషనల్స్ మెడల్స్ సాధించిన క్రీడారులు హర్షవర్ధన్, వంశీ, వెంకన్నదొర, హరికిరణ్ గంగాభవానీ, హరిద్వార్ నేషనల్స్ మెడలిస్టు అయిన అఖిల్, మల్లిఖ, లకు మెడల్స్ సర్టిఫికెట్లను కర్రి పద్మశ్రీ అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మహిళలు సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం ద్వారా అపద సమయంలో వారిని వారు రక్షించుకునే అవకాశం ఉంటుందని ప్రతి బాలికలు తప్పకుండా మర్షల్ ఆర్ట్సు సాధన చేయాలన్నారు. అనంతరం ఎలాంటి లాభాపేక్ష లేకుండా చిన్నారులకు ఉచితం మర్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇస్తున్న అర్జునరావును ఎమ్మెల్సీ దంపతులు సాలువాకప్ప సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ సత్యనారాయణ, తులసీ, కె.వి. సత్యనారాయణ, పి.త్రిమూర్తులు అరుణా, దుర్గా, జిల్లా నలు మూలల నుండి వచిన కీడారులు పాల్గొన్నారు.

# అమలాపురంలో మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి అంత్యక్రియలు





**అమలాపురం(మనసులో మాట) డిసెంబరు14 :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి పార్థివ దేహాన్ని ఆయన స్వగృహమైన అయినవిల్లి మండలం విలస గ్రామపంచాయతీ పరిధిలో రావిగుంట చెరువు కు శనివారం తీసుకొచ్చారు. శనివారం కృష్ణమూర్తి ఢిల్లీలో ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఢిల్లీ నుండి ఆదివారం ఆయన పార్థివ దేహాన్ని రావిగుంట చెరువు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు సానుభూతిపరులు రాజకీయ నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు .అనంతరం అక్కడ నుండి భారీ ఊరేగింపుగా అమలాపురం బయలుదేరి స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద దళిత నాయకులు ఆయన అమలాపురం పార్లమెంట్ సభ్యునిగా మూడుసార్లు విజయం సాధించి ఆయన చేసిన అభివృద్ధి వ్యక్తిగత విషయాలను మాట్లాడారు. అనంతరం అక్కడనుండి ఊరేగింపుగా స్థానిక నల్లవంతెన వద్ద గల ఆయన గోడౌన్స్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశం వద్ద పలువురు దళిత నాయకులు రాజకీయ విశ్లేషకులు కృష్ణ కృష్ణమూర్తి యొక్క రాజకీయ అనుభవం గురించి మాట్లాడారు. అనంతరం ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## సమీక్ష స్పెషాలిటీ దంత వైద్యశాల 14వ వార్షికోత్సవం సందర్భంగా

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ..



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 14..** స్థానిక సర్పవరం జంక్షన్ లో సమీక్ష మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల 14వ వార్షికోత్సవం పురస్కరించుకుని వృద్ధులకు దుప్పట్లు ఆదివారం పంపిణీ చేసారు . ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమీక్ష మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల అధినేత డాక్టర్ సువర్ణ రాజు పేద, మధ్యతరగతి వర్గాలకు అనుకూలంగా సేవలు అందిస్తున్నారని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని సేవలు అందిస్తున్నారని అన్నారు. డాక్టర్ సువర్ణ రాజు మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఆధునిక చికిత్స విధానాలైన డిజిటల్ స్కాన్, ఎక్స్ రే వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వీటి వలన తక్కువ సమయంలో, ఖచ్చితత్వమైన కొలతలతో దంతాలను అమర్చే అవకాశం ఉందని డాక్టర్ సువర్ణరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు జె జి ఎస్ ప్రభాకర్ రాజు, చింతపల్లి సుబ్బారావు, కుమార్ యాదవ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## భారత దేశ మాజీ ప్రధాని వాజపేయి విగ్రహా ఏర్పాటుకు

# భూమి పూజ చేసిన బి.జె.పి శ్రేణులు..

**- జిల్లా బి.జె.పి పార్టీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 14..** బీజేపీ సీనియర్ నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహా ఏర్పాటుకు ఆదివారం బి జె పి శ్రేణులు భూమి పూజ చేశారు. కాకినాడ లోని రామారావు పేట మూడు లైట్లు జంక్షన్ వద్ద రాజా ట్యాంక్ ప్రాంగణం లో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ శ్రేణులు హాజరయ్యారు. రాజా ట్యాంక్ ప్రాంగణంలో వాజపేయి నిలువెత్తు విగ్రహాన్ని ఈ నెల 21వ తేదీన ఏర్పాటు చేస్తామని 25వ తేదీన ఆయన జయంతిని భారీగా నిర్వహిస్తామనిఈ సందర్భంగా వారు వెల్లడించారు. బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వాజపేయి హయాంలో భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. అందుకని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ ప్రాంగణాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. వేదమంత్రోచ్ఛారణతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు ఎనిమిరెడ్డి మాల కొండయ్య, పైడా కృష్ణమోహన్, పైడా భావన ప్రసాద్, వేటుకూరి సూర్యనారాయణ రాజు, మాజీ కార్పొరేటర్లు గోడి సత్యవతి, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ తుమ్మల పద్మ, నాయకులు గోడి వెంకట్, గూటూరు పద్మ, గట్టి సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ, కుండల సాయికుమార్, చక్కా రమేష్, అరిపిరాల శ్రీనివాస్, శంకర్ సింగ్, కే. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ ను ఢీ కొట్టి లారీ బోల్తా....



**సామర్లకోట (మనసులో మాట) డిసెంబర్ 14..** సామర్లకోట కాకినాడ కెనాల్ రోడ్డు రైల్వే గూడ్స్ షెడ్ ఎదురుగా ఫ్లే ఓవర్ బ్రిడ్జి డివైడర్ని ఆదివారం తెల్లవారుజామున ఒక లారీ ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు, లారీ బోల్తా కొట్టిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్ను క్రమబద్ధీకరించి, ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. ఇంకా వివరాలు తెలియవలసి ఉంది.




# డబ్బున్నా సేవ చేసే గుణం అందరికీ రాదు

**గుడ్ సీడ్ ఫౌండేషన్ స్థాపించి దాని ద్వారా నిరు పేదలను ఆదుకుంటున్న వ్యక్తి కుంచె రమణారావు**

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 14 :** పుట్టుకనుంచి సంపన్నుడు కాదు ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన యువకుడు వైఎస్ఆర్సిపి ప్రారంభం నుండి ఆపార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ చిన్న చిన్న కాంట్రాక్టు పనులు చేస్తూ ఆర్థికంగా బలపడి పేద ప్రజలకు అండగా ఉండాలనే సంకల్పంతో గుడ్ సీడ్ ఫౌండేషన్ స్థాపించాడు. ఆయనే కుంచే రమణారావు ఆయన స్వస్థలం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ పరిధిలో జగ్గరాజుపేట. అమలాపురంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయాన్ని స్థాపించి ఆపదలో ఉన్న పేదలకు నేనున్నాననే భరోసాతో తన స్థాయికి తగ్గట్టుగా ఆర్థికసహాయం చేస్తూ ఎందరినో ఆదుకుంటూ ప్రజల మన్నలు పొందుతున్నారు. ఆయన చేస్తున్న సమాజ సేవకు అందరు ప్రశంసలు పొందుతున్న రమణారావు ఆపదలో ఉన్న వారికి వికలాంగులు,ప్రమాద భారినపడి వైద్య సేవలు చేయించుకునే వారికి చదువు కోసం పేదరికం అడ్డుగా ఉన్న యువతకు తనకు తోచిన సహాయం అందిస్తున్నారు. అయితే మొదటి నుంచి రమణారావు చేస్తున్న సేవలు పట్ల కొందరు ఏదో లభ్య పొందడానికి ఇలా చేస్తున్నాడని అనుకున్నప్పటికీ ఆయన సేవా దృక్పథాన్ని చూసి అమలాపురం నియోజకవర్గం లో ప్రజలే కాకుండా ఇతర నియోజక ప్రజలు మెచ్చుకోవడం గమనార్హం. అతనికి రాజకీయ భవిష్యత్తు అండగా ఉంటామనిఈ సందర్భంగా పలువురు బాహాటంగా చేబుతున్నారు .ఇటీవల అమలాపురం రూరల్ ఇందుపల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుతూ ఫీజుకు డబ్బులు లేక చదువును మధ్యలో ఆపేసిన సంగతి తెలుసుకున్న రమణారావు 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే కొమరగిరిపట్నం కొత్త కాలనీకి చెందిన వికలాంగుడు నెల్లి ఏడుకొండలు రోడ్డు ప్రమాదంలో గాయపడి అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏడుకొండలకు 10,000 ఆర్థిక సాయం అందించారు. ఇలా ఒకరిద్దరు కాకుండా నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న కుసుమే రమణారావును పలువురు అభినందిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్స్

# నూతన సంఘం ఏర్పాటు




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 14..** కాకినాడ జిల్లా లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్ ఆదివారం సమావేశమై నూతన సంఘం ఏర్పాటు చేశారు.బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ విశ్రాంత శాస్త్రవేత్త బి.వెంకటేశ్వరరావు, ఇన్కమ్ టాక్స్ విశ్రాంత అడిషనల్ కమిషనర్ డి.వి.సుబ్బారావు ,సీజీఎస్టీ రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ వివి.ఎల్ఎన్.కమలాకరరావు,కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమాఖ్య జనరల్ సెక్రటరీ ఎస్వీఎస్ఎన్.సాయిరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కాకినాడ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కమలాకరరావు,ఉపాధ్యక్షులు తురగా సూర్యారావు(రిటైర్డ్ పోస్టు మాస్టర్),కార్యదర్శి కెవిఆర్. వరప్రసాద్(ఎన్ఐహెచ్),సహ కార్యదర్శి కె.రాజేష్(పోస్టల్స్),కోశాధికారిగా పి. సాగర్(పోస్టల్స్) ఉప కోశాధికారి కె.వి.కృష్ణ(ఇన్కమ్ టాక్స్),కార్యనిర్వాహక కార్యదర్శి శరబండి రాజు(బిఎసెనెల్), కన్వీనర్ మూర్తి(కస్టమ్స్),కొకన్వీనర్ ప్రసాదరావు,కార్యవర్గ సభ్యులు ఎ. రమణ, సిహెచ్. రామారావు, రవిశంకర్ పట్నాయక్, ఎన్వీ. అబ్బాయి, విజయకాంతం, జేసీ. చోప్రా, ఎస్. సూర్యనారాయణ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామని వెల్లడించారు.

# మెడికవర్ క్యాలెండర్ను ఆవిష్కరించిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 14..** కాకినాడ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విశేష గుర్తింపు పొందిన కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర ( 2026 ) క్యాలెండర్ ను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) తన కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని, ఆధునిక వైద్య సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆరోగ్య పై అవగాహన పెంపొందించే విధంగా రూపొందించిన ఈ క్యాలెండర్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ సెంటర్ హెడ్ శుభాకర రావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గొప్ప మానవతావాది ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 14..** ధనం పుట్టింది భోగాల కోసం కాదని పరులకు సహాయం చేస్తూ ఆనందంగా గడపడానికినని ఆది శంకరాచార్యుల బోధనల కనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన కష్టార్జితాన్ని పరులకు పంచుతున్న గొప్ప మానవతావాది అని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల మంగళగిరిలో టి- 20 ప్రపంచ కప్ సాధించిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిందన్నారు.విజేతలైన ఒక్కొక్కరికి అయిదు లక్షలురూపాయలు సహాయ సిబ్బంది ఒక్కొక్కరికి 2 లక్షలురూపాయలు చొప్పున మొత్తం 84 లక్షలు రూపాయలు ప్రోత్సాహకంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందజేశారని అన్నారు. అదేవిధంగా ప్రతి మహిళ క్రికెటర్ కు పట్టుచీర , శాలవాలతో జ్ఞాపికను, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ తో కూడిన బహుమతులు అందజేశారని అన్నారు. అదేవిధంగా ఆ జట్టులో మన ఆంధ్రకు చెందిన క్రికెటర్లకు నిత్యవసర సరుకులు కూడా పవన్ కళ్యాణ్ పంపడం జరిగిందన్నారు .జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించగా అదే రోజు సాయంత్రానికి పవన్ కళ్యాణ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడమే గాక నాణ్యతగా రోడ్డు నిర్మించాలని అధికారులను ఆదేశించారని అన్నారు. తనకు వేలాది ఎకరాలు లేవని, వందల కోట్లు ఆస్తులు లేవని సామాన్య జనం కోసం రాజకీయాల్లోకి వచ్చానని ప్రకటించిన విధంగానే సినిమా నటుడిగా తనకు వచ్చే పారితోషకాన్ని దానకర్ణుడిగా అవసరమైన వారికి అందిస్తూ మానవతను ఆయన చాటుతున్నారని అన్నారు. ఎలాంటి అవినీతి మరకలు లేకుండా ప్రజా సమస్యలపై స్పష్టమైన నిబద్ధతతో కూడిన దృక్పథమే సిద్ధాంతంగా సేవలు అందిస్తూ దేశంలో నిజాయితీపరుడైన రాజకీయ నాయకుడిగా వినతికెక్కిన గొప్ప మానవతావాది పవన్ కళ్యాణ్ అని అడబాల కొనియాడారు.

# రేపటి నుండి ధనుర్మాస పూజలు – గ్రామోత్సవం



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 14..** భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలిచే ధనుర్మాస పూజలు రేపటినుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. సంప్రదాయబద్ధంగా గ్రామోత్సవం ప్రత్యేక పూజలతో మొదలయ్యే ఈ ధార్మిక కార్యక్రమాలు భోగీ పర్వదినాన జరిగే కల్యాణ మహోత్సవంతో వైభవంగా సమాప్తమవుతాయి. ఈ సందర్భంగా పలు గ్రామాలలోని ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడనున్నాయి.
గొల్లపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్. రామకృష్ణశార్యుల ఆధ్వర్యంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహించబడనున్నాయి. అలాగే కాజులూరు శ్రీ గోపాలస్వామి ఆలయంలో రాకుదిటి శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో భక్తిపూర్వకంగా పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి.కుయ్యేరు గ్రామంలోని శ్రీ మదన గోపాలస్వామి ఆలయంలో ఖండవిల్లి శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఇదే విధంగా కోలంక గ్రామంలోని శ్రీ కేశవ స్వామి ఆలయంలో కూడా ఖండవిల్లి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ధనుర్మాస ఆరాధనలు సాగనున్నాయి. అయితపూడి గ్రామంలో కండవిల్లి సాయిరాం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సేవలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించనున్నాయి. ప్రతి రోజు ఉదయపు అభిషేకాలు, అర్చనలు, ధనుర్మాస విశేష సంకీర్తనలు, హరినామ స్మరణలతో ఆలయాలు ఆధ్యాత్మిక కాంతులతో వెలుగొందనున్నాయి. ధనుర్మాసం భక్తి, నియమం, శ్రద్ధలకు ప్రతీకగా భావించబడుతుంది. ఈ మాసంలో నిర్వహించే పూజలు, వ్రతాలు భక్తులకు సకల శుభాలను ప్రసాదిస్తాయని నమ్మకం. గ్రామోత్సవాల నేపథ్యంలో నిర్వహించే ఈ ప్రత్యేక పూజలు గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు సాంస్కృతిక సంప్రదాయాలను సజీవంగా నిలుపుతున్నాయి.

### కేంద్ర ప్రభుత్వం కేల్ మహోత్సవం కార్యక్రమం కి

# శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 14:** ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ కలిగి తద్వారా ఆరోగ్యాన్ని పొందాలననే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని 4 మండలాల ఎంఈఓలు, పీఈటీలు, కూటమి నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో సంసద్ ఖేల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 15 ఏళ్లలోపు 20 ఏళ్లలోపు బాల బాలికలతో పాటు,50 ఏళ్ల లోపు వాటికి, దివ్యాంగులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించి, ఆరోగ్యకర సమాచాన్ని నిర్మించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అనపర్తి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా, ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కార్యక్రమం చేపడుతున్నామని, 16వ తేదీన బిక్కవోలు లో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ర్యాంకులు, మార్కులు ప్రాతిపదికగా కాకుండా ఆరోగ్యం ప్రాతిపదికగా తల్లిదండ్రులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల బాలికలకు రామాయణ మహాభారతం కురుక్షేత్ర భగవద్గీత శ్లోకాలు పై శిక్షణ

### - వేద పండితులు కేశవాచార్యులు



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 14:** అనపర్తి పాత ఊరిలోని సత్తి పోతారెడ్డి తేతలి రామిరెడ్డి గార్ల రామాలయంలో, బాల బాలికలకు రామాయణం, మహాభారతం, కురుక్షేత్రం భగవద్గీత శ్లోకాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య శ్రీరామ దీక్ష తీసుకున్న రాజమహేంద్రవరానికి చెందిన వేద పండితులు వేదం కేశవాచార్యులు పాల్గొని, రామాయణం మహాభారతంపై ప్రవచనాలు చెబుతూ, అయోధ్యలో నాటి నేటి పరిస్థితులను వివరించారు. అదేవిధంగా చిన్నారులకు శ్లోకాలను నేర్పించారు. వచ్చే వేసవి కాలంలో అయోధ్య బాల శ్రీరాముల చరిత్ర తెలిపే విధంగా సినిమాను చిత్రీకరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదాంతం భాస్కరాచార్యులు, ఆలయ కమిటీ కర్రి రామారెడ్డి (రామన్న తాత), తేతలి వెంకటరెడ్డి, సత్తి పోతారెడ్డి, చిర్ల వీర రాఘవరెడ్డి, ద్వారంపూడి సత్తిరెడ్డి, నాగమణి టీచర్, బాల బాలికలు, తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ

### నిరుపేదలకు ఆదుకోవడం లో కూటమి ప్రభుత్వం ముందుంటుంది - దాట్ల



**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 14:** ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామనే నమ్మకం భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. వివిధ కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నియోజకవర్గం లో 49మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 21లక్షల 27వేల 420 రూపాయలు విలువైన చెక్కులను సుబ్బరాజు పంపిణీ చేశారు.పార్టీ సభ్యత్వం కలిగి రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి పార్టీ ద్వారా మంజూరైన అయిన రూ. 5 లక్షల సాయం పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, చెల్లి అశోక్, కట్టా సత్తిబాబు, అర్ధాని శ్రీనివాస్, గుద్దటి జమ్మి, చిక్కం శ్రీనివాస్,గోదాసి గణేష్ లతో పాటు కూటమి నాయకులు, తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిహెచ్‌సి భవనానికి మరమ్మతులు అత్యవసరం



**కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 14..** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించే ఈ కేంద్రాలు సక్రమంగా పనిచేయాలంటే మౌలిక వసతులు తప్పనిసరి. అయితే మండలంలోని కోలంక గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం దయనీయ స్థితిలో ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఈ కేంద్ర భవనంలో స్లాబ్ పెచ్చులుడుతూ ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బంది భయాందోళనల మధ్య విధులు నిర్వర్తించాల్సి వచ్చింది. సిబ్బంది భద్రతతో పాటు రోగుల ప్రాణాల రక్షణ దృష్ట్యా అధికారులు తాత్కాలికంగా ఒక ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అక్కడికి మార్చాల్సి వచ్చింది.
అయితే ఆ ప్రైవేటు భవనంలో సరైన వసతులు లేకపోవడం వల్ల సిబ్బంది గానీ, రోగులు గానీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గదుల కొరత, పరిశుభ్రత లోపించడం, రోగులకు అవసరమైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వైద్య సేవల నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, చిన్న పిల్లలు అనేక అసౌకర్యాలకు గురవుతున్నారు. వాస్తవానికి పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి కొద్దిపాటి మరమ్మతులు చేపడితే అది పూర్తిగా వినియోగయోగ్యంగా మారే అవకాశం ఉంది. స్లాబ్ మరమ్మతులు, గోడల పునరుద్ధరణ, మౌలిక వసతుల మెరుగుదల వంటి పనులు చేపడితే సిబ్బందికి భద్రతతో కూడిన పని వాతావరణం లభిస్తుంది. అలాగే రోగులకు కూడా సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించవచ్చు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కోలంక గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి తగిన నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత పరిష్కారం చూపడం అత్యవసరం.

# శ్రీ ప్రజ్ఞ లో విజయవంతంగా ట్రై ఇట్ పరీక్ష




**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 14..** కాకినాడ జిల్లా జగ్గంపేటలో శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై ఇట్ ఎగ్జామ్ లో 1200 మందికి పైగా విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థ చైర్మన్ బండారు నాగబాబు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ ఈ పరీక్షలో అనేకమంది విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శిస్తూ ఈ ఎగ్జామ్ ఎంతో ఆసక్తిగా వ్రాసారని 1200 పైగా ఈ పరీక్షలో పాల్గొన్నారని ఈ పరీక్ష యొక్క పేపర్ విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఈ పరీక్షకు హాజరవ్వడానికి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.మరియు ఈ పరీక్షలు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు 21 తారీకు ఆదివారం నాడు మూడు క్యాటగిరిగా విభజించి పదవ తరగతి విద్యార్థులకు మొదటి బహుమతి 10,000 రూపాయలు రెండో బహుమతి 5000 రూపాయలు మూడో బహుమతి 3000 రూ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# వృద్ధుడు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోగా ఇద్దరు యువకులు కాపాడిన ఘటన



అనపర్తి మనసులో మాట డిసెంబర్ 14: అనపర్తి నుంచి కేశవరం వైపు వెళ్లే కెనాల్ రోడ్డుపై వెళుతున్న వృద్ధుడు కెనాల్ లో పడగా ఇద్దరు వ్యక్తులు కాపాడిన ఘటన చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళితే ఓ వృద్ధుడు కాలువలో పడి నీటి ప్రవాహంలో వేగంగా కొట్టుకుపోతూ ఉండగా, కాలువ మధ్యలో ఉన్న ఒక చెట్టు కొమ్మ పట్టుకొని రక్షించమంటూ అరుస్తూ ఉన్నాడు, సరిగ్గా అదే సమయంలో, అనపర్తి నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న అనపర్తికి చెందిన ఇద్దరు యువకులు వాసంశెట్టి వంశీ, రమణ ఆ వృద్ధుడి అరుపులు విని, కాలువ నీటిలో కొమ్మను పట్టుకుని పోరాడుతున్న, ఆ వృద్ధుడిని చూసి వారు వెంటనే చలించిపోయారు. వెంటనే కాలువలోకి దిగి వృద్ధుడిని క్షేమంగా రక్షించగలిగారు. ఒక ప్రాణాన్ని కాపాడగలిగినందుకు తమకు మనసుకు చాలా, సంతృప్తిగా అనిపించిందని రక్షించిన యువకులు సంతోషం వ్యక్తం చేశారు. సమయస్ఫూర్తితో స్పందించి, ఎంతో ధైర్యంతో ఆవృద్ధుడి న ప్రాణాలు కాపాడిన యువకులను స్థానికులు అభినందించారు.



### ఏడువరాల వెంకన్న నిత్యాన్నదాన పథకానికి

# రూ. లక్ష విరాళం

**కొత్తపేట (మనసులో మాట) డిసెంబర్ 14..** ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి, తణుకు చెందిన మోటపర్తి సూర్య వెంకట కృష్ణ శేషగిరిరావు , కాదంబరి సత్యవాణి దంపతులు కుటుంబ సభ్యులు రూ, లక్ష,116 లు ఆలయ సహాయ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావుకు అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

# జిల్లా స్థాయిలో గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన

- రేపట్నుంచి ఈ నెల 21 వరకూ
  రాజమహేంద్రవరం ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపంలో..
- ఏపీ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్, ఎండీ విశ్వ ఎం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన నేటి (సోమవారం) నుంచి ఈ నెల 21 వరకు (ఏడు రోజుల పాటు) స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించ నున్నట్లు ఏపీ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ ఎం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసే గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన, అమ్మకంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 40 మంది ప్రతిభావంతులైన హస్తకళాకారులు పాల్గొని, వివిధ రకాల చేతి పనులు, చేతితో నేయబడిన ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయిస్తారని తెలిపారు. భారత ప్రభుత్వ టెక్స్ టైల్స్ మంత్రిత్వ శాఖ- డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండీక్రాఫ్ట్స్) సహకారంతో జిల్లా స్థాయిలో ఈ ప్రదర్శన- అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రదర్శనలో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, కలంకారి (బ్లాక్ అండ్ పెన్), వుడ్ కార్వింగ్స్, క్రోచెట్ లేస్, లెదర్ పప్పెట్స్, ఇమిటేషన్ ఆభరణాలు, డ్రెస్, కార్పెట్స్, టై అండ్ డై, డ్రై ఫ్లవర్స్, హ్యాండ్ ప్రింటెడ్ టెక్స్‌టైల్స్, మధురై సంగుడి, పిప్లి ఆప్లిక్ వర్క్ తదితర సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శన లక్ష్యం హస్త కళాకారులను ప్రోత్సహించడం, వారి ఆదాయాన్ని పెంపొందించడం, భారతీయ హస్తకళల పరిరక్షణ కావడం విశేషమన్నారు.
ప్రదర్శన ప్రారంభం, దీప ప్రజ్వలన కార్యక్రమం నేటి (సోమవారం) సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, హ్యాండ్లూమ్స్, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి ఎస్ సవిత ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్- డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి,
ఎమ్మెల్యేలు రాజమండ్రి (సిటీ) ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, తూర్పు గోదావరి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్, డెవలప్‌మెంట్ కమిషనర్ ఆఫ్ హ్యాండీక్రాఫ్ట్స్-అపర్ణ లక్ష్మి, విజయవాడ తో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన కం అమ్మకాలు నేటి నుంచి ఈ నెల 21 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు, ఆదివారాలు, ప్రభుత్వ సెలవులు సహా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ప్రదర్శనను సందర్శించి, హస్త కళాకారులను ప్రోత్సహించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి

# ఆలయ కోనేటి ఆధునికరణ పనులను ప్రారంభం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 14..** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో గల దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కోనేటి ఆధునికరణ పనులను ఆదివారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సీనియర్ టిడిపి నాయకుడు గ్రామ పెద్ద రేఖా బుల్లి రాజు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో రాజపుడి, పరిసర గ్రామాల ప్రజలు భక్తుల సహకారంతో శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని ప్రతిష్టించడం జరిగింది. 2003 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో శివాలయం కోనేటిని నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ ఆలయం గొప్ప విశిష్టతతో భక్తుల కోరిన కోరికలు తీరడం జరుగుతుందని ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఒరిస్సా నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఇక్కడ స్వామివారి కడియాలు ధరించడం జరుగుతుంది. ఈ కోనేటిని నూతనంగా ఆధునికరించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సహకారంతో ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి కోనేటిని అభివృద్ధి చేయడం జరుగుతుందని బుల్లి రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, భూపాలపట్నం ప్రసాద్, ఉప్పలపాటి బుల్లబు, గనిశెట్టి సన్యాసిరావు, ముమ్మన దుర్గ, నంగన నారాయణరావు, నంగన శ్రీను, బత్తుల వెంకన్న, బత్తుల గణేష్, మంచాల హేమాద్రి ప్రసాద్, తాండ్రంగి అచ్చారావు, తిరువీధుల పరమటయ్య, గేడ్డం అచ్చిరాజు, ఆలయ కమిటీ చైర్మన్ ముచ్చు సూరిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు పాలంకి బద్రి నారాయణ మూర్తి, వైస్ చైర్మన్ గేడ్డం శ్రీను, ఎండిఓ చంద్రశేఖర్, ఎనర్జీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రచయిత్రి ఎంవీ పద్మావతి హఠాన్మరణం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** ఆధ్యాత్మిక చింతనాపరురాలు, సనాతన సంస్కృతి పరిరక్షకురాలు, రచయిత్రి, ప్రముఖ ఆర్కిటెక్చర్ ఎంవీ రామానుజమ్ సతీమణి ముదుంబై వెంకట పద్మావతి (56) హఠాన్మరణం చెందారు. గుండెలో నొప్పి రాగా స్టంట్ మార్పించే ప్రయత్నంలో ఉండగానే ఆమె మరణించారు. చినజీయర్ స్వామి పట్ల స్వతహాగానే అతి భక్తి కలిగిన పద్మావతి కొన్నేళ్ల క్రితం 'శాంతి నికేతన్' పాఠశాల నిర్వహించారు. ఆమె తండ్రి ఎంవీ నారాయణాచార్యులు, మామ చిరంజీవి కీలక పాత్ర వహించిన ఆంధ్రకేసరి యుజన సమితి, వాటి అనుబంధ విద్యా సంస్థలలో పద్మావతి కూడా విభిన్న పదవులలో కొనసాగారు. విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం పెంచే తరగతులను కూడా ఆమె నిర్వహించేవారు. శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల విద్యార్థినీ సంఘం నాయకురాలిగా కూడా వ్యవహరించిన పద్మావతి, పలు వక్తృత్వ, వ్యాస రచన పోటీలలో గతంలో అనేక బహుమతులు పొందారు. ఆమె మృతికి నగరంలోని పలువురు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## వైఎస్సార్సీపీ ర్యాలీ విజయవంతానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలి



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 14:** వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా అమలాపురంలో నిర్వహించే మహార్యాలీకి పార్టీ శ్రేణులు తరలిరావాలని పార్టీ తాళ్లరేవు మండల కన్వీనర్ కాదా గోవిందకుమార్ కోరారు. సోమవారం ఉదయం 9 గంటలకు యానాం ఎదురులంక బాలయోగి వారధి వద్దకు పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు. అక్కడనుంచి మహిపాల చెరువు వద్ద వి.కన్వెన్షన్ హాల్ దగ్గరకు చేరుకుంటామన్నారు. అక్కడనుంచి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీగా అమలాపురం హైస్కూల్ సెంటర్ కి వెళ్లి అక్కడ ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన కోఆర్డినేటర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ర్యాలీగా గడియారపు స్థంభం సెంటర్ దగ్గర నుంచి ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రం నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి సంతకాల ప్రతులు తరలింపు కార్యక్రమంలో భారీగా పార్టీ శ్రేణులు పాల్గొనాలని గోవింద కుమార్ పిలుపునిచ్చారు.

## ఆయుర్వేద వైద్య నిపుణులు దుడ్డు రాజయ్య సేవలు ఎనలేనివి సంస్మరణ సభలో వక్తలు

**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 14:** ఇంజరం గ్రామానికి చెందిన ఆయుర్వేద వైద్య నిపుణులు స్వర్గీయ దుడ్డు రాజయ్య చేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం ఇంజరం గ్రామంలో మహేంద్రవాడ శ్రీరంగసాయి స్వగృహం వద్ద కాకరపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో రాజయ్య సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు ఓలేటి వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన అనేక పుస్తకాలను సేకరించి గ్రామస్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేవారన్నారు. రాజయ్యకు సాహిత్యం ఎంతో అభిలాష అని, అనేక సాహిత్య సభలకు హాజరై మాడుగుల నాగఫణిశర్మ, గరికిపాటి నరసింహారావులు జరిపే సహస్రావధానంలో కృత్యువుగా ఉండేవారన్నారు. ఒకప్రక్క ఆయుర్వేదం. మరోప్రక్క సాహిత్య సేవలతో ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు. ఆయుర్వేద వైద్యం ద్వారా రాజయ్య చేసిన సేవలను గ్రామ సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, సాలగ్రామ భీమశంకర శర్మ, కాకరపర్తి సుబ్రహ్మణ్యం, దుడ్డు సూర్యనారాయణమూర్తి తదితరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓలేటి బంగారేశ్వర శర్మ. నృసింహదేవర వెంకట విశ్వనాధం. ద్విభాష్యం నగేష్ బాబు, మధునాపంతుల సత్యన్నారాయణమూర్తి, మధునాపంతుల వెంకట చలపతి, ఆకెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొసలి కోసం బోను








**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 14:** అయినవిల్లి లంక గ్రామస్తులను హడలెత్తిస్తున్న మొసలి కోసం ఫారెస్ట్ అధికారులు బోను అమర్చారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎంవీవీఎస్ ప్రసాద్ అయినవిల్లి మండలం అయినవిలంక గ్రామంలో చెరువును తలపించే గోతులో మొసలి సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు .అటవీ సిబ్బంది మొసలిని బంధించడానికి గొయ్యి మధ్యలో ఒక దిబ్బపై రాత్రి సమయంలో మొసలి వస్తున్న ఆప్రాంతంలో బోనును అమర్చారు .బోను ముందు ఒక కోడిను ఎరగా పెట్టారు. సుమారు మూడు ఎకరాల స్థలంలో చెరువును తలపించే గోతులు గ్రామానికి చెందిన వ్యక్తి చేపల పెంపకం చేపట్టాడు .ఆ మొసలి ఆ చెరువులో చేపలను తింటూ స్వేచ్ఛగా విహరిస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఫారెస్ట్ అధికారి ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న మొసలిని బంధించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని దీనికోసం బోనును కూడా అమర్చామన్నారు. ఒకవేళ బోనులో మొసలి చిక్కితే దాన్ని రంపచోడవరం అటవీ ప్రాంతం జలాశయం వద్ద విడిచిపెడతామన్నారు. ఇటీవల వచ్చిన గోదావరి ఉధృతికి అది ఈప్రాంతానికి వచ్చి ఉంటుందని ఆయన తెలిపారు .గత ఏడాది నవంబర్ నెలలో అమలాపురంలో సమనస -అమలాపురం ప్రధాన పంటకాలలో ఒక మొసలిని సమనస లాకుల వద్ద పట్టుకున్నామని అయితే అది కాలువ కాబట్టి సులువుగా దొరికిందన్నారు. ఈ ప్రాంతంలో మొసలి చిక్కడానికి కొంచెం కష్టంగానే ఉంటుందని అయినప్పటికీ దాన్ని బంధించి సురక్షిత ప్రాంతంలో విడిచిపెడతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆయన ఒక హెచ్చరిక చేశారు. ఎవరైనా గ్రామస్తులు ఈ మొసలి పై దాడికి ప్రయత్నిస్తే వారిపై వన్యప్రాణుల సంరక్షణ చట్టంపై కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షస్తామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మొసళ్ళు ఒకటా రెండా అని విలేకరులు అడగ్గా ఏదైనా ఒక మొసలిని పట్టుకుంటే గాని ఎన్ని ఉన్నాయనేవి చెప్పలేమన్నారు. మొసలి సంచారంపై చెరువు చుట్టూ హెచ్చరిక బోర్డులు పెట్టమని ప్రసాద్ తెలిపారు.

## పేదింటి చిన్నారిని ఆదుకునే వారెవరు

# ఆ దేవుడే దిక్కుఅంటున్న తల్లిదండ్రులు

### - మా చిన్నారిని ఆదుకోండి మాకు మీరే దేవుళ్ళు

**కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 14..** కాకినాడ జిల్లా కోటనందూరు మండలం బొద్దవరం గ్రామానికి చెందిన గడ్డం మహేష్, అనిత దంపతుల ఏకైక సంతానంగా పుట్టిన దీక్షిత పది నెలలకే అనారోగ్యంగా ఉండడం గమనించి దగ్గరలో ఉన్న ఆస్పత్రులని తిరగగా బోన్ మేరో కేసుగా నిర్ధారించారని ఇలాంటి వ్యాధి చిన్నారికి సోకడం పట్ల తల్లిదండ్రులు బంధువులు ఎంతో ఆవేదన చెందుతూ తమకున్న ఇంటిని సుమారు 8 లక్షల వరకు తాకట్టుపెట్టి ఖర్చు చేసిన ఫలించ లేదు. స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్య ను సంప్రదించగా ఆమె వీరి బాధ అర్థం చేసుకుని



ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎనిమిది లక్షలు సహాయాన్ని అందించారు. ఆ చిన్నారిని గత పది రోజులుగా హైదరాబాదు హైటెక్ సిటీ లో గల సింధు హాస్పిటల్లో చేర్చగా అక్కడి వైద్యులు ఈ ఆపరేషన్ నిమిత్తం 18 లక్షలు ఖర్చవుతుందని చెప్పగా ఆ తల్లిదండ్రులు బాధ వర్ణనతీతం బాలిక తల్లిదండ్రులు తిరగని చోటు లేదు చేయి చాసినా ఫలించలేదు వారే మీడియా ద్వారా తన బాధలను చెప్పుకుంటూ సహాయం చేయమని వేడుకుంటున్నారు. ఆ చిన్నారిని కాపాడి ప్రాణదాతలు కండి, వారి ఆవేదనను ఆపండి: గడ్డం మహేష్ 6302726691 ఈ నెంబర్కు మీకు తోచినంత సహాయం చేసి ప్రాణదాతలు కండి.

# మర్యాదపూర్వకంగా...





**ప్రత్తిపాడు(మనసులోమాట) డిసెంబర్ 14..** ప్రతిపాడు నియోజకవర్గంలోని శంఖవరం చెందిన పలువులు ముద్రగడ అభిమానులు ఆదివారం సాయంత్రం మాజీ మంత్రి వైయస్సార్సీపి అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసం కిర్లంపూడిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. తామంతా ముద్రగడ కుటుంబానికి తరతరాలుగా అనుబంధం కలిగి ఉన్నామని ముద్రగడ కుటుంబం తమకు తమ గ్రామానికి చేసిన అభివృద్ధి నేటికీ మరిచిపోలేమనీ ఈ సందర్భంగా వారన్నారున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ముద్రగడ పద్మనాభం పని చేసిన కాలంలో తమ కు తమ ప్రాంతానికి చేసిన అభివృద్ధి నేటికీ కళ్ళ ముందు కనబడుతోందని వారు ఈ క్రమంలో గుర్తుచేసుకున్నారు. ముద్రగడ తరువాత నియోజకవర్గానికి వచ్చిన ఏ నాయకులు తమ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ముద్రగడ కుటుంబం నుండి వారసత్వంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ముద్రగడ గిరిబాబు వెంటే నడుస్తామని గిరిబాబును ప్రత్తిపాడు ఎమ్మెల్యేగాను జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రానికి ముఖ్యమంత్రి గారు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అదే లక్ష్యంతో పార్టీకి పనిచేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. సోమవారం వైసిపి పార్టీ తలపెట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తమ శంఖవరం నుండి గిరిబాబు సారథ్యంలో కాకినాడ తరలి వస్తామన్నారు . తనను కలిసిన ముద్రగడ అభిమానులను గిరిబాబు ఆప్యాయంగా పలకరించి వారందరికీ అండగా ఉంటానని తన తండ్రి చేసిన అభివృద్ధి నేటికీ గుర్తు తనకు వివరించడం పట్ల గిరిబాబు సంతోషం వ్యక్తం చేసి వారందరికీ కృతజ్ఞ తలు తెలిపారు. ఎవరూ ఎవరికీ భయపడనవసరం లేదని పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు అభిమానులకు ముద్రగడ కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా గిరిబాబు తనను కలిసిన అభిమానులకు హామీ ఇచ్చారు.

# ఏలేశ్వరంలో తూర్పు కాపు ఆత్మీయ సమావేశం లో రాష్ట్ర పెద్దలు..

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఓ బి సి లో తూర్పుకాపులను చేర్చండి - తూర్పు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిసిని రామచంద్ర మోహన్



**ఏలేశ్వరం(మనసులో మాట )డిసెంబర్ 14..** ఏలేశ్వరం పట్టణంలో స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు కాకినాడ జిల్లా తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు బంక కోదండరాం అధ్యక్షతన ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తూర్పు కాపు సంఘ అధ్యక్షుడు పిసిని రామచంద్ర మోహన్,పట్టణ ప్రముఖ తూర్పు కాపు నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఏలేశ్వరం పట్టణ తూర్పు కాపు నాయకులు మాట్లాడుతూ ఈ పట్టణం లో నివసిస్తున్న తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ లేక కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగాలు,మెడికల్ సీట్లు కోల్పోతున్నారనిఆవేదన వ్యక్తం చేసారు. తూర్పు కాపులను కేంద్ర ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్ వచ్చేందుకు రాష్ట్రము లో నివసిస్తున్న తూర్పు కాపులంతా ఐక్య పోరాటం చేయాలన్నారు. అలాగే అధిక శాతం తూర్పు కాపులున్న ఏలేశ్వరంలో కనీసం కమ్యూనిటీ హాల్ కూడా లేకపోవడం గమనార్హం అన్నారు. వెంటనే కమ్యూనిటీ హాల్ స్థలం కు నగర పంచాయతీ చైర్ పర్సన్ చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం పిసిని రామచంద్ర మోహన్ మాట్లాడుతూ తూర్పు కాపులకు ఓ బి సి రిజర్వేషన్ గత కొన్ని సంవత్సరాల నుంచి ధర్నాలు,వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే తూర్పు కాపులకు ఓబీసి రిజర్వేషన్ ఇచ్చే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు నాయకులు అలమండ చలమయ్య, శిడం వెంకటేశ్వరరావు, పైల సుభాష్ చంద్రబోస్,సామంతుల సూర్య కుమార్, సుంకర రాంబాబు,సోరాడు ప్రసాద్, అలమండ నాగేంద్ర,సతివాడ రాజేశ్వరరావు,పైల విజయ్ కుమార్,సిరిపురపు రాజేష్,రాష్ట్ర తూర్పు నాయకులు,పట్టణ తూర్పు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు

# అధిక ప్రాముఖ్యత

### - జ్యోతుల నవీన్

**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 14..** కోటి 80 లక్షల రూపాయలతో ఎనర్జీఎస్ నిధులతో కిర్లంపూడి మండలం వీరవరం నుండి భూపాలపట్నం బి టి రోడ్డు నిర్మాణం పనులను పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఉమాశంకర్ తో కలిసి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పనులను పరిశించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లకు ప్రాముఖ్యత ఇస్తూ గ్రామాల కనెక్టివిటీ రోడ్లన్నీ పూర్తి చేస్తున్నామని ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, లింక్ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అందులో భాగంగాకిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామం వరకు నూతనంగా నిర్మిస్తున్న కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని పూర్తి కావస్తున్నాయని ఎక్కడ రాజీ లేకుండా క్వాలిటీగా రోడ్డు నిర్మిస్తున్నామని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ రోడ్డు పనులు చేపట్టామని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నియోజవర్గానికి పంచాయతీరాజ్ నుండి 25 కోట్లు, ఆర్ అండ్ బి నుండి 27 కోట్లు నిధులు మంజూరు చేసి జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. తొందరలోనే రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు. ఆయన వెంట ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, ఎస్వీఎస్ అప్పలరాజు, వీరం రెడ్డి కాశి బాబు, తోట గాంధీ, చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, గొల్లపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ అచీవర్ అవార్డుల ప్రధానం



**రామచంద్రపురం(మనసులో మాట)డిసెంబరు14..** మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం మోడరన్ అచీవర్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన నిర్వహించిన మోడరన్ అచీవర్ స్కాలర్షిప్ ఎంపిక కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని, 1480 మంది విద్యార్థులు వివిధ హైస్కూళ్ళ నుండి ఈ ఎంపిక కార్యక్రమానికి హాజరు అయ్యారని పేర్కొన్నారు. వీరిలో 146 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఆదివారం వారికి పురస్కారాలు అందజేసామన్నారు. విజేతలకు ఎలైట్, ప్లాటినం,డైమండ్,గోల్డ్, సిల్వర్ క్యాటగిరి అవార్డులను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థుల,తల్లిదండ్రుల ఆసక్తి మేరకు ఇంటర్మీడియట్ కోర్సు తమ కళాశాలలో చదివినట్లయితే ఫీజులో రాయితీ ఇస్తున్నట్టు స్పష్టం చేశారు. అనంతరం ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ....తమ కాలేజీలో జెఈఈ /నీట్ /ఈఏపి సెట్ ప్రోగ్రామును అత్యున్నత ప్రమాణాలతో బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఇసి, సిఈసి గ్రూపులను ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అకాడమిక్ ఇయర్ నందు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడమే కాక, ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షలైన జేఈఈ, నీట్, అలాగే రాష్ట్రస్థాయి ఈఎపి సెట్ నందు అత్యుత్తమ ర్యాంకులు,పర్సంటైల్ సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేదన్నారు. రామచంద్రపురం మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీ నందు ప్రణాళికాబద్ధమైన బోధనతో ఇంటర్మీడియట్ ప్రోగ్రాం జరుగుతున్న విషయం తల్లిదండ్రులు గమనించాలని కోరారు. పేరెంట్స్ తీసుకునే ఒక మంచి నిర్ణయమే విద్యార్థులకు గొప్ప భవిష్యత్తును కలుగజేస్తుందని వ్యాఖ్యానించారు. ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్ తో పాటు జెఈఈ /నీట్ స్టాఫ్ పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించిన న్యాయమూర్తులు



**పెద్దాపురం, (మనసులో మాట) డిసెంబర్ 16..** యూత్ భారతదేశంలోనే పంచరామ క్షేత్రం గా ప్రసిద్ధి చెందిన సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తితో సహా పలువురు న్యాయమూర్తులు ఆదివారం దర్శించారు. ఇన్చార్జ్ ఈవో వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ కు, ఇతర న్యాయమూర్తులకు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు,వేద పండితులతో ఘన స్వాగతం పలికారు. బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామిని న్యాయమూర్తులు దర్శించారు. నంది మండపంలో అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి, సోమేశ్వర్ శర్మ, రాజా గోపాల శర్మ తదితర పండితులు న్యాయమూర్తులకు వేద ఆశీస్సులు అందించారు. ఈవో వడ్డీ శ్రీనివాసరావు స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని న్యాయమూర్తులకు అందించారు. పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ పోలీసులు భద్రత కల్పించారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డు పై రాత్రి పూట ప్రయాణం పై ప్రభుత్వం ఆంక్షలు..

**మారేడుమిల్లి (మనసులో మాట) డిసెంబర్ 14 ..** చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రోడ్డు ప్రయాణంపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రాత్రి వేళ ఘాట్ రోడ్డుపై ప్రయాణం చేయకుండా చింతూరు ఐటీడీఏపీవో ఆంక్షల ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాచలం నుంచి రాత్రి వేళ ఏపికి వెళ్లే వాహనదారులకు ఆంక్షలపై ప్రభుత్వం ఈ విజప్తి చేసింది. ప్రజా భద్రత కోసం ఆంక్షలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం నేపథ్యలో ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించింది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ ప్రయాణంపై ఆంక్షలు ఉండనున్నాయి. వాహనదారులు ఈ విషయాన్ని గమనిం చాలని ఏపీ సర్కార్ సూచించింది.

## ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ బుక్ ఆవిష్కరణ



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబర్ 14:** ప్రముఖ సినీ నటులు, విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటిల జన్మదిన వేడుకలను వారి అభిమానులు ఆదివారం పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పిఠాపురం టౌన్ ఎస్ఐ మణి కుమార్ గారు, అభిమానుల సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ రూపొందించిన "సంక్రాంతికి వస్తున్నాం" బుక్ ఆఫ్ రికార్డ్స్ను ఎస్ఐ మణి కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెంకటేష్ గారు కుటుంబ కథా చిత్రాలకు క్యారఫ్ అడ్రస్ అని, ఆయన సినిమాలు కుటుంబ విలువలను ప్రతిబింబిస్తాయని ప్రశంసించారు. వెంకటేష్ అభిమానుల సంఘం నాయకులు వడ్డీ నాని, సాయి, నాగబాబు, రామకృష్ణ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కూటమి నాయకులతో కూటమి జెండా ఆవిష్కరణ



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 14 :** గోకవరం మండలం కృష్ణునిపాలెం పంచాయతీ పరిధిలోని పోలవరం నిర్వాసిత పునరావాస కాలనీ లో ఆదివారం కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో దాసరితమ్మన్న దొర కూటమి జెండాను ఆవిషరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన మొట్టమొదటి కార్యక్రమం కావడంతో నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి.జె.పి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర, జనసేన నాయకులు దుర్గ బాబు, ఆర్ అండ్ఆర్ కాలనీ తెదేపా మండల ఉపాధ్యక్షుడు సిద్దా సత్యన్నారాయణ, తెదేపా నాయకుడు కరిబండి విష్ణు మూర్తి, జనసేన నాయకుడు వీరవల్లి పోసిబాబు, తెదేపా నాయకులు కరిబండి అయ్యప్ప, అది నారాయణ, అయ్యప్ప, నాగేశ్వరరావు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# దశాబ్ద కాలం తరువాత దుర్గంధ సమస్యకు చెక్

### -కోటిలింగాల పేట పంప్ హౌస్ వద్ద గుర్రపు డెక్క తొలగింపు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే వాసు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** ఏళ్ల తరబడి ఉన్న... ఎవరూ పరిష్కరించని సమస్యకు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తాము శాశ్వత పరిష్కారం చూపించామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 41వ డివిజన్ కోటిలింగాల పేట పంప్ హౌస్ వద్ద చేపట్టిన గుర్రపు డెక్క తొలగింపు, డీ సిల్టేషన్ పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ పదేళ్ల తర్వాత స్థానిక కోటిలింగాల పేటలో సమస్యలకు విముక్తి లభించిందన్నారు. ఎందుకంటే దుర్గంధంతో ఉన్న ఆ ప్రాంతంలో పంప్ హౌస్ దగ్గర చెరువులో డీసిల్ట్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పేపరు మిల్లు సహకారంతో రూ. 25 లక్షల సీఎస్సార్ నిధులు తీసుకొచ్చి, డిసిల్టింగ్ పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే గుర్రపు డెక్క తొలగించగా, కోటీ పాతిక లక్షల రూపాయలతో అదనంగా మరో పంప్ హౌస్ నిర్మించామన్నారు. రూ.10 లక్షలు మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో విద్యుత్తు సరఫరా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దాదాపు ఒక కోటీ, 60లక్షలతో కోటిలింగాల పేటలో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. దశాబ్ద కాలంగా ఎవరూ పట్టించుకోని సమస్యకు ఇప్పుడు తమ చొరవతో మోక్షం కల్గిందని వివరించారు. కాగా ఏనాటి నుంచో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కోటిలింగాల పేట వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వాసుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా లూథర్ గిరిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల పరిస్థితిని గవనించామని, అక్కడ క్షుణ్ణంగా ఎమ్మెల్యే వాసు పరిశీలించి, త్వరలోనే రోడ్లు పూర్తిచేయించనున్నట్లు హామీ ఇచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వాసు వెంట ఉన్నారు.

# ఔషదాల గుట్టు... కోడ్ తో రట్టు

### క్యూర్ కోడ్ తో నకిలీ మందులకు చెక్






**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 14:** క్యూర్ కోడ్ ఇప్పుడు మందు బిళ్ళల జాతకాలను చెప్పేస్తుంది. ఇన్నాళ్లు మెడికల్ షాప్ వాళ్ళు ఇచ్చే మాత్రలు నకిలీవా కావా అన్నది తెలుసుకోలేని పరిస్థితి. ఇక దీనికి ఇబ్బంది లేదు. వీటి పై ఉండే కోడ్ స్కాన్ చేస్తే చాలు మొత్తం చరిత్ర అంతా తెలుసుకోవొచ్చు. ఇప్పటి వరకూ ఔషదాలపై గడువు తేదీలనే వినియోగదారులు పరిశీలించే వారు. ఇకపై సెల్ ఫోన్ తో కోడ్ ను స్కాన్ చేయడం అలవాటు గా మారనుంది. ప్రస్తుతం క్యూ ఆర్ కోడ్ అన్ని విషయాల్లో కీలకం గా మారింది. అంతటా మందులు వినియోగం అధికమైన నేపథ్యంలో వీటిని ముద్రించి అందరి ఆరోగ్యాల పరిరక్షణ కు చర్యలు తీసుకుంటున్నా రు. బీపి, షుగర్, యాంటి బయోటిక్స్, ఫెయిన్ కిల్లర్స్, విటమిన్ ఔషదాలను తయారు చేసే కంపెనీలు తమ మందుల స్ట్రిప్ లపై ఇవి ముద్రిస్తున్నాయి. జనాలకు వీటితో ఎంతో మేలు చేకూరుతుందని ఔషధ నియంత్రణ అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రముఖ బహుళ జాతి కంపెనీ లే వీటికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. విడుతల వారీగా మిగిలిన సంస్థలు అమల్లోకి తేనున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 3500 వరకూ మందులు దుకాణాలు ఉన్నాయి. కోనసీమ జిల్లా లో సుమారు 1200 కి పైగా మందులు షాపులు ఉన్నాయ్. వీటిలో ముమ్మిడి వరం మండలం లో 50 కి పైగా ఉన్నాయి. యేటా రూ. కోట్లతో విలువైన ఔషదాలను విక్రయి స్తున్నారు. అధికారుల తనిఖీల్లో అప్పుడప్పుడు నకిలీ వి, కాలం చెల్లినవి పట్టుబడుతున్నా తిరిగి ఇవి పుట్టుకోస్తూనే ఉన్నాయి.దీనికి అడ్డు కట్ట వేసేందుకు ఈ కొత్త విధానాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చింది. వీటిని అన్ని మందుల కంపెనీ లు విధిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. నిర్ణిత గడువులోగా మొత్తం దేశంలో అన్ని ఔషధ సంస్థలు దీనిని అమలు చేసేలా చర్యలు తీసుకోను న్నారని అధికారులు తెలిపారు. కొన్ని కంపెనీ లు ఈ కోడ్ ను పక్కాగా అమలు చేస్తున్నాయి. కోడ్ తో ఔషదం దేనికి పని చేస్తుందో తెలియడం తో పాటు అది ఎక్కడ తయారయ్యింది. ఆ ప్రాంతం వివరాలు తెలుస్తాయి. ఏ మోతాదులో ఏ ఏ పదార్థాలు దాన్లో ఉన్నాయో అలాగే ఏ మోతాదులో దానిని వినియోగించాలో అన్న సమాచారం స్పష్టమవుతుంది. ఏ రోగం ఉపశమనానికి దీనిని వాడొచ్చనే వివరాలతో పాటు ఏయే రోగాలు ఉన్న వారు ఈ మందులు వినియోగించకూడదనే జాగ్రత్తలు సైతం ఈ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలుస్తుంది

## ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చిలో ఘనంగా సండే స్కూల్ క్రిస్మస్ వేడుకలు



**పిఠాపురం,( మనసులో మాట) డిసెంబరు 14:** స్థానిక ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చిలో ఆదివారం సాయంత్రం సండే స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో క్రిస్మస్ సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చర్చి అధ్యక్షులు గుబ్బల సాల్మన్ రాజు అధ్యక్షత వహించారు. పాస్టర్ థియేప్లస్, సండే స్కూల్ సూపరింటెండెంట్ ఆర్. దేవదర్శిని డానియల్ పర్యవేక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన క్రైస్తవ గీతాలాపన కార్యక్రమంలో డాక్టర్ గుబ్బల అనిలా, సుజాత కెనడి ప్రత్యేకంగా పాటలు పాడి దేవుని మహిమను చాటారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని, చిన్నారుల ప్రదర్శనలను తిలకించి వారిని ప్రోత్సహించారు. క్రిస్మస్ సందేశాన్ని పాస్టర్ థియేప్లస్ అందించారు. అనంతరం, సండే స్కూల్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమ నిర్వాహకులు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## 'ఆదిత్య' వాలంటీర్ల స్వచ్ఛ భారత్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 14:** స్థానిక కోటిపల్లి బస్టాండు సమీపంలో గల తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల, యానిమేషన్ వింగ్, బిజినెస్ స్కూల్ ఎన్ఎస్ఎస్- యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఆదివారం 'స్వచ్ఛ భారత్' లో పాల్గొన్నారు. ఎండిపోయిన పెద్ద పెద్ద చెట్లను తొలగించి, పనికిరాని చెట్లను కొట్టివేసి, ఖాళీ స్థలంలో నేరేడు, మామిడి, పనస, ఉసిరి, మొక్కలను నాటడానికి సిద్ధం చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 7నుండి 9 గంటల వరకు నిరాటంకంగా జరిగింది. రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్వీ రమాదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పోలుకొండ సాయి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బీ విమల, ఆఫీస్ స్టాఫ్, బీ కిరణ్ కుమార్, ఇండియన్ యూత్ రెడ్ క్రాస్ కోశాధికారిణి డాక్టర్ వీఎస్వీఏబీఎస్ మహాలక్ష్మి, ఎఫ్ఎస్ఎస్ కు చెందిన సుధాకర్ పట్నాయక్, ఆజాద్ రాజు, డీ పోసి రామ్, ఎస్ పృధ్వీరాజ్, పీ మనోజ్ తేజ, ఏ ఆదిత్య, ఎస్కే ఆదిల్, బీ ముఖేష్, సీహెచ్ కార్తీక్, వీ జగదీష్, బీ గౌతమ్, ఎన్ సుమ, జీ కౌసల్య, వీ శ్రావణి, బీ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా రాష్ట్రము 2,00,746 కేసుల పరిష్కారం

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 14..** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్లకు విశేష స్పందన లభించింది. శనివారం ఒక్కరోజే 2,00,746 కేసులు పరిష్కారమయ్యాయి. మొత్తం రూ 52.56 కోట్ల రూపాయలు పరిహారం గా అందజేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకూర్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వహణ అధ్యక్షులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్రాయ్, హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్యక్షులు జస్టిస్ ఎన్.రవినాథ్ తిల్హరి మార్గదర్శకంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దిగువ న్యాయస్థానాల్లో 431 లోక్ అదాలత్ బెంచ్లను నిర్వహించారు. ఇరువర్గాల ఆమోదంతో రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించారు. హైకోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్లో న్యాయ మూర్తులు జస్టిస్ కుంచెం మహేశ్వరరావు, జస్టిస్ వై. లక్ష్మణరావు పాల్గొన్నారు. పెండింగ్లో ఉన్న 150 కేసులు పరిష్కరించి రూ 2.81 కోట్ల రూపాయలు పరిహారం అందజేశారు. లోక్ అదాలత్ లు విజయవంతమవడానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, అధికారులకు న్యాయసేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి బీఎస్వీ హిమబిందు, హైకోర్టు న్యాయసేవల కమిటీ కార్యదర్శి జి.మాలతిలు ఈ సందర్భంగా కృత్షతలు తెలిపారు.



## టిడిపి కుటుంబసభ్యులకు అండగా ఉంటాం

### - ప్రభుత్వ విప్, దాట్ల

**ఐ .పోలవరం, మహి న్యూస్, డిసెంబర్ 14..** తెలుగుదేశం పార్టీ కోసం నిర్విరామ కృషిచేసి ప్రాణాలు కోల్పోయి టీడీపీ కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అన్నారు. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్త కుటుంబానికి 5 లక్షల రూపాయలు పార్టీ ద్వారా మంజూరైన చెక్కులు ఆయన వారి కుటుంబానికి ఆదివారం అందజేశారు. అలాగే సరైన ఆర్థిక స్తోమత లేక ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామనే భరోసాకల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం. ముందుకు సాగుతుందన్నారు. వివిధ కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిదినుండి 49మంది లబ్దిదారులకు మంజూరిఅయిన రూ. 21లక్షల 27వేల 420 రూపాయలు విలువైన చెక్కులను సుబ్బరాజు మురమళ్ల పార్టీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో పంపిణీ చేశారు..పార్టీ సభ్యత్వం కలిగి రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి పార్టీ ద్వారా మంజూరీ అయిన రూ. ఐదు లక్షల సాయం పత్రాలను అందించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, సంఘాన్ని వెంకటేష్, దొమ్మేటి రమణ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు గుద్దటి జమ్మి, సాగి రాజు సూరిబాబు రాజు, ఏలూరు మూర్తి, గంజా శ్రీను, ధూళిపూడి బాబి, చెల్లి సురేష్, కట్టా సత్తిబాబు, మద్యం శెట్టి పురుషోత్తం, చోడిశెట్టి నాగు, లంకలపల్లి జమ్మి, సొసైటీ అధ్యక్షులు కడియం వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీనివాస్, పెంట రవికుమార్, లంకలపల్లి బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుంకరపాలెం ప్రధాన రహదారి నిర్మాణంలో నిర్లక్ష్యం..!

- కొత్త రహదారిపై భారీ వాహనాల రాకపోకలు..
- కుంగిపోతున్న సిసి రహదారి..
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 14:** కోట్లాది రూపాయలతో నిర్మిస్తున్న సిసి రహదారి నిర్మాణం పై అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఏళ్ల తరబడి ఉండాల్సిన రహదారి నిర్మాణంలో అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాళ్ళరేవు మండల పరిధిలోని సుంకరపాలెం ప్రధాన రహదారిని రూ. 1.61 కోట్ల వ్యయంతో జాతీయ రహదారి216 నుంచి స్థానిక అంబేద్కర్ నగర్ వరకు సీసీ రహదారిగా అభివృద్ధి చేస్తున్నారు. ఆయా పనులు గత వారం రోజులుగా జరుగుతున్నాయి. అయితే యానాం-ద్రాక్షారామ రహదారిలో ఉన్న ఈ సీసీ రహదారిని అభివృద్ధి చేసేందుకు రహదారిని పూర్తిగా మూసివేయడంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు, వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే రాత్రి వేళల్లో మాత్రం భారీ వాహనాలు సంచరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు సీసీ రహదారిపై తిరగడాన్ని పలువురు మొబైల్లో చిత్రీకరించారు. సీసీ రహదారిని వేసి రెండు రోజులైనా కాకుండా భారీ వాహనాలను ఎలా అనుమతిస్తున్నారంటూ అధికారులపై మండి పడుతున్నారు. ఏళ్ల తరబడి ఉండాల్సిన సీసీ రహదారిపై బారీ వాహనాలు తిరగడం వల్ల రహదారి నాణ్యత దెబ్బతింటుందని. ఇప్పటికే కొన్నిచోట్ల రహదారి కిందికి దిగబడిపోయిందని ఆరోపిస్తున్నారు. రహదారి మూసివేసి తాము అనేక ఇక్కట్లు పడుతుంటే పలువురు ఇష్టారాజ్యంగా కొత్త రహదారిపై వాహనాలతో వెళ్లడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత ప్రాతిపదికన నిర్మించే సీసీ రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు, భద్రతా ప్రమాణాలు కూడా పాటించాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు పూర్తి పర్యవేక్షణతో పనులు చేపట్టాలని, సీసీ రహదారి పూర్తిగా పటిష్టం అయ్యేవరకు ఎటువంటి వాహనాలను అనుమతించరాదని కోరుతున్నారు.

## స్వర్గీయ నల్లమిల్లిమూలా రెడ్డి విగ్రహా ఏర్పాటుకు శంకుస్థాపన

**అనపర్తి మనసులో మాట డిసెంబరు 14:** అనపర్తి మండలం కుతుకులూరు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకసభ్యులు, పూర్వపు శాసనసభ్యులు స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల,కుతుకులూరు గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

సోమవారం 15 డిసెంబర్ 2025




# నాగలూరు గ్రామ ప్రజలకు ఆరోగ్య వరం

### - ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం



**ధర్మవరం రూరల్ డిసెంబర్ 14 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలం నాగలూరు గ్రామంలో ఉచిత శ్రీ రసామృత ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్లు ఉపేంద్ర రెడ్డి, సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు విస్తృతంగా అందించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులు, సాధారణ రోగాలకు ఆయుర్వేద చికిత్సలు అందించడంతో పాటు, బీపీ, షుగర్ వంటి వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ సురేష్, మాట్లాడుతూ, తాను నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలో గవర్నమెంట్ ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయుర్వేదం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ధర్మవరం రూరల్ మండల పరిధిలోని నాగలూరు గ్రామంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని సుమారు 200 మంది గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నారని, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆయుర్వేద మందుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని కోరారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిరు కల్యాణ మహోత్సవాలు

### అధ్యక్షుడు బయన గారి నాగరాజ్

**ధర్మవరం డిసెంబర్ 14 (మనసులో మాట)** పట్టణములోని చిన్నూరు రోడ్డు అనంతపద్మనాభ స్వామి నగర్లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 24, 25 రెండు రోజులపాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయం, గోవింద మాల సేవా కమిటీ అధ్యక్షుడు బయనగారి నాగరాజు, బాలం శ్రీనివాసులు, గురు స్వామి దాసరి తిమ్మిశెట్టి శ్రీనివాసులు, దాసరి బాలాజీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 24న విశ్వకేశన పూజ స్వామివారికి స్నాపన తిరుమంజనం, సాయంత్రం కోదండ రామస్వామి భజన బృందం చే, అభయ హస్త సేవా సమితి వారిచే అన్నమాచార్య కీర్తనలు ఆలపించబడునని తెలిపారు. 25న శ్రీనివాస వారి తిరు కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, అర్చకుల వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తదుపరి సాయంత్రం గ్రామోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ వేడుకలకు దాతలకు ఘన సన్మానం ప్రత్యేక పూజలు కూడా ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద మాల సేవ కమిటీ, గజ్జల రెడ్డి, కాశీ విశ్వనాథ్ ,పల్లపు శ్రీనివాసులు, బీర్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### - ఆర్డీవో మహేష్



**ధర్మవరం డిసెంబర్ 14 (మనసులో మాట)** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను రెవెన్యూ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మహే తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఈ వేదిక వద్దనే విచారణ చేపట్టిన తర్వాత తెలిపారు. ఇప్పటికే దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను కలెక్టర్ ఆదేశాల మేరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈ వేదికలో డివిజన్ వివిధ విభాగాల అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను డివిజన్ ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలి అని తెలిపారు.

## కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సోదరుడు వెంకటకృష్ణారెడ్డి



ధర్మవరం డిసెంబర్ 14 (మనసులో మాట) పట్టణంలోని 32 వ వార్డు సత్య సాయి నగర్కు చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త కారుపోతల సోము (36) ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. సమాచారాన్ని అందుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు వెంకట కృష్ణారెడ్డి అక్కడికి చేరుకొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్త కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**పలమనేరు డిసెంబర్ 14 ( మనసులో మాట):** పలమనేరులోనే మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఆత్మీయ పూర్వకమైన వాతావరణం లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2014 సంవత్సరం నుండి 2025 వరకు 12 సంవత్సరాల లో బీటెక్ కోర్సు పూర్తిచేసుకుని కళాశాల వదిలి వెళ్ళిన విద్యార్థుల కలయిక పండుగ వాతావరణన్ని తలపింప చేసిందని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఎన్ టి యు సిఎస్సి విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ బాబు కీలక ఉపన్యాసం చేశారు. ఈ పూర్వ కలయిక పూర్వ విద్యార్థులకు గత విషయాలను నెమరు వేసుకోవడానికి కళాశాలలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని ప్రతి సంవత్సరం రెండవ ఆదివారం ఈ పండుగ ను జరుపుకోవాలని చాలా ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను సమావేశాలను ఇతరులతో పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ రెడ్డి ప్రసాద్, హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.

### తిరుమల శ్రీవారి నైవేద్యంలో

# ఆసక్తికర మార్పులు



**తిరుమల, పలమనేరు డిసెంబర్ 14 ( మనసులో మాట):** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని టీటీడీ ఆధ్వర్యంలో డిసెంబరు 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 233 కేంద్రాల్లో ప్రముఖ పండితులు తిరుప్పావై పాశురాల ప్రవచనాలు చేయనున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం 5:30 గంటలకు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో తిరుప్పావై ప్రవచనాల ప్రారంభ సమావేశం ఏర్పాటు కానుంది. ఆచార్య చక్రవరి రంగనాథన్ తిరుప్పావై ప్రవచనం చేస్తారు.

టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ధనుర్మాసం ముగిసే వరకు తిరుమలలోని నాదనిరాజనం వేదిక, తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కేటీ రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం దక్షిణ మాడవీధిలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామి వారి తేరుకు సమీపంలోని తొలప్ప మండపం, రామ్ నగర్ క్వార్టర్స్ వద్ద ఉన్న గీతా మందిరం, ఎల్ఎస్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతిరోజు తిరుప్పావై ప్రవచనాల పారాయణం జరుగుతుంది.

డిసెంబరు 16 మధ్యాహ్నం 1:23 నిమిషాలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ మరుసటి రోజు నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై పాశురాలను నివేదిస్తారు. జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారు.

టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజూ తెల్లవారుజామున 4 నుండి 6 గంటల వరకు సుప్రభాతం స్థానంలో ఏకాంతంగా తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. ఈ కారణంగా సుప్రభాతం సేవా టికెట్లు జారీ చేయరు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నెల రోజుల పాటు తెల్లవారుజామున 5:15 నుండి 6:15 గంటల వరకు ధనుర్మాసం గంట, ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి, శ్రీ కోదండరామస్వామి, అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో తెల్లవారుజామున 4 నుండి 5:30 గంటల వరకు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై పారాయణం, 5:30 నుండి 6:30 భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.



## విజయవంతంగా ముగిసిన డాక్టర్ ఎస్. నాగమణి మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్

ధర్మవరం డిసెంబర్ 14 (మనసులో మాట) పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ సీతా రామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో డాక్టర్ ఎస్ నాగమణి మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ చేసి టోర్నమెంట్ క్రీడలు ఈనెల 13వ తేదీ 14వ తేదీ రెండు రోజులపాటు దిగ్విజయంగా చెస్ క్రీడలు ముగిశాయి. ఈ చెస్ టోర్నమెంట్ యువర్ ఫౌండేషన్ ధర్మవరం, హైవే చెస్ అకాడమీ అనంతపురం వారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ చెస్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ అధ్యక్షులుగా చాంద్ బాషా, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈశ్వరప్ప నేతృత్వములో జరిగాయి. అనంతరం చాంద్ బాషా, ఈశ్వరప్ప, హాయ్ బ్రో చెస్ అకాడమీ అనంతపురం టోర్నమెంట్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ ఆల్ ఇండియా ఓపెన్ చేసి టోర్నమెంటులో 236 మంది ఇచ్చేసి క్రీడాకారులు రెండు రోజులుగా ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ఘనపరచడం జరిగిందన్నారు, మొదటి రోజున 6 రౌండ్లు చివరి రోజున మూడు రౌండ్లు వెలసి 9 రౌండ్లు చెస్ టోర్నమెంట్ జరిగిందని తెలిపారు. ఈ చెస్ట్ టోర్నమెంటులో బాలురు, బాలికలకు వేరువేరుగా క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చెస్ క్రీడా టోర్నమెంట్లో ఫస్ట్ ర్యాంక్ ఓ. కుషాల్ మనీ క్రీడాకారుడు 1914 రేటింగులో 81/2 పాయింట్లు కైవసం చేసుకున్నారని తెలిపారు, వీరికి ట్రోఫీతో పాటు 15 వేల రూపాయలు నగదును అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండవ ర్యాంకు జే. మల్లేశ్వరరావు రేటింగ్ 1837లో 8 పాయింట్లు కైవసం చేసుకోగా పదివేల రూపాయల నగదు ట్రోఫీ అందించడం జరిగిందన్నారు. తదుపరి మూడవ ర్యాంకుగా వై.లాలిత్య రేటింగ్ 1531లో 8 పాయింట్లు సాధించగా ట్రోఫీతోపాటు 8000 రూపాయలు నగదును ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం ఫస్ట్ ప్రైజ్ నుంచి 35వ ప్రైజ్ వరకు రూ. 1,25,000 విజేతలైన చెస్ క్రీడాకారులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ చెస్సు టోర్నమెంటులో వసతి, భోజనము తదితర సౌకర్యములను యువర్స్ ఫౌండేషన్ వారు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యఅతిథిగా ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్, రవి ప్రకాష్, ఐఎంఏ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి హాజరు కావడం జరిగిందన్నారు. ఆర్గనైజర్ గా ఈశ్వరయ్య, ఆర్గనైజింగ్ అధ్యక్షులుగా చాంద్ బాషా వ్యవహరిస్తూ, మొత్తం చెస్ క్రీడాకారులను చెస్ అకాడమీ టోర్నమెంట్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ పర్యవేక్షణ చేస్తూ విజయవంతంగా చేయుటలో సహకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర ,కార్యదర్శి జయరాం, డాక్టర్ సుబ్బారావు, సత్రశాల మల్లికార్జున, కౌన్సిలర్ కేత లోకేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్లు

## జనవరి 1 నుంచి లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి



**పలమనేరు డిసెంబర్ 14( మనసులో మాట) :** రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు విజ్ఞప్తి ఏపీ రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంలో పనిచేసే రిటైర్డ్ అయిన పెన్షనర్లు అందరూ 2026 జనవరి ఒకటి నుండి మాత్రమే లైఫ్ సర్టిఫికెట్లు జీవన్ ప్రమాణ యాప్ ద్వారా నమోదు చేయాలని రాష్ట్ర ఖజానా శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు వి గురురాజారావు తెలిపారు. స్థానిక నార్త్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులందరూ వారు పొందుతున్న పెన్షన్ కొనసాగించాలంటే తాము జీవించి ఉన్నట్లు లైఫ్ సర్టిఫికెట్లు జీవన్ ప్రమాణ యాప్ ద్వారా 20 26 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి ఫిబ్రవరి 28 లోగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. పెన్షనర్లు సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో గాని లేదా రాష్ట్ర పరిధిలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో గాని అసోసియేషన్ కార్యాలయంలో గాని నెట్ సెంటర్లో గాని మీసేవ కేంద్రాలు పోస్ట్ ఆఫీస్ లో గాని జీవన్ ప్రమాణ యాప్ ద్వారా సమర్పించాలన్నారు. ధ్రువీకరణ ప్రక్రియలో ఆధార్ కార్డు పెన్షన్ ఐడిసి ఎఫ్ఎంఎస్ నెంబర్ బ్యాంక్ పాస్ బుక్ ఓటిపి కోసం మొబైల్ తప్పక తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్, జ్ఞానేశ్వర్, ఆర్ముగం శెట్టి, బాలసుబ్రమణ్యం, చంద్రశేఖర్, రమేష్ బాబు, అక్బర్ బాషా, నరసింహులు, చంగలయ్య, మాలతి, నాగభూషణం, రామానాయుడు, వినాయక, గురు స్వామి నాయుడు, పురుషోత్తం, భద్రమ్మ, చక్రపాణిశెట్టి, స్వామినాథన్, తదితరులు పాల్గొన్నారు.